పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 85 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 26-6-2026 పేజీలు 12 వేల 5/-



# గంట ఎక్కువ పని చేయండి!

**ఎగ్గొట్టే వాళ్లతో పన్నులు కట్టించండి.. ముఖ్యమంత్రి సీట్లో మీ సోదరుడున్నాడు**

**మీ కష్టాల్లో ప్రభుత్వం తోడుంటుంది.. కలిసి రాష్ట్రాన్ని నంబర్ 1గా నిలబెడదాం**

**నన్ను రేవంతన్న అంటేనే సంతోషం.. పీఆర్సీ త్వరలో అమలు చేస్తాం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు.. ఉద్యోగుల బీమా పథకం ప్రారంభం**

**హైదరాబాద్, జూన్ 25 మీడియా టుడే**
ఉద్యోగుల విశ్వాసమే తమ బలం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ఒక గంట అదనంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మీ సోదరుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నారని, అందరం కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం ఆయన ఉద్యోగుల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉద్యోగులకు బీమా రక్షణ గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి తన వద్దకు వచ్చి చెప్పినపుడు సాధ్యమవుతుందని నమ్మలేదన్నారు. సింగరేణిలో తొలుత అమలు చేద్దామని ఆయన సూచించారని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.1.20 కోట్ల వరకు బీమా వస్తుందని చెప్పారని వెల్లడించారు. కార్మికుడు, ప్రభుత్వం పైసా చెల్లించకుండా ఈ పథకం ఎలా సాధ్యం అవుతుందని తాను ప్రశ్నించానన్నారు. భట్టి ఉద్యోగుల వేతనాల లావాదేవీలు నిర్వహించే బ్యాంకర్లతో మాట్లాడి ఇందుకు ఒప్పించారని చెప్పారు. 45 మంది సింగరేణి కార్మికులు మృతి చెందితే ప్రతి కుటుంబానికి రూ.కోటి పైగా చెక్కులు అందాయని తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలది ఇంట్లో కష్టాలను బయటకు చెప్పుకోలేమని మనస్తత్వమని, ఎవరేమనుకుంటే మనకెందుకులే అని బరితెగించి వీధుల్లో తిరగలేరని వ్యాఖ్యానించారు. తానూ అక్కడి నుంచే వచ్చానని, చెప్పుకోలేని బాధ, తీర్చలేని సమస్య ఉన్నప్పుడు కష్టాల్లో ఉన్న కుటుంబానికి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. బతికున్నప్పుడు ఉన్న బంధుత్వాలు చితికి పోయినప్పుడు నిలబడవని అన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే యజమాని కాబట్టి వాళ్ల కష్టసమయంలో ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించి, 16 బ్యాంకులను ఒప్పించి ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. తన గురించి తాను ఒక సందర్భంలో గుంపు మేస్త్రీగా చెప్పుకున్నందుకు అవహేళన చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తాను గుంపు మేస్త్రీనేనని, ఈ గుంపే తన బలమని, ఈ గుంపే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతుందని చెప్పారు. తాము దొరలమని, గడీలు ఉన్నాయని కొందరు చెప్పుకుంటారని, తనకు అలాంటి పోకడలు లేవని అన్నారు. ఎవరైనా తనను రేవంతన్నా అని పిలిస్తేనే తనకు ఇష్టమని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం అయిన కొత్తలో ఉద్యోగులు తనను అన్నా అని పిలుస్తుంటే అధికారులు వచ్చి సార్ అని పిలవమని చెప్పే ప్రయత్నం చేశారని, మరోసారి అలా చేస్తే ముందు నీ ఉద్యోగం పోతుందని అధికారిని హెచ్చరించానని తెలిపారు. తన రాజకీయ జీవితంలోనూ జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ప్రజలు ప్రేమతో రేవంతన్న అని పిలిస్తేనే ఇష్టంగా ఉండేదన్నారు. అన్న అనేది శాశ్వతం అని, పదవులు వస్తాయి, పోతాయని వ్యాఖ్యానించారు.

## గడువులోగా రహదారుల పనులు పూర్తి కావాలి

**నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కేంద్ర మంత్రి గడ్కరీ**



**న్యూఢిల్లీ, జూన్ 25 మీడియా టుడే**
తెలంగాణలో చేపట్టిన జాతీయ రహదారుల పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో బుధవారం తెలంగాణ, జమ్మూకశ్మీర్, లడఖ్‌లో చేపట్టిన జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఆయన వేర్వేరుగా సమీక్షించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, పర్యవేక్షక యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. రహదారులపై మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వానాకాలంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా చూడాలని, ఇందుకోసం సత్వర ప్రతిస్పందన బృందాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## పోలీస్ స్టేషన్‌పై సైనికుల దాడి



**జమ్మూ, జూన్ 25: మీడియా టుడే**
పోలీసు స్టేషన్‌పై దాడి చేసి, సిబ్బందిని గాయపరిచారన్న ఆరోపణలతో ఆర్మీ కమాండింగ్ ఆఫీసర్ సహా పలువురు సైనికులపై కేసులు నమోదయ్యాయి. జమ్మూకశ్మీర్‌లోని కిష్ట్వాడ్ జిల్లా అథోలి పోలీసు స్టేషన్‌పై దాడి జరిగినట్టు గురువారం పోలీసు అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన పేరుతో ఓ ఆర్మీ అధికారికి చెందిన ప్రయివేటు వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడమే దీనికంతటికీ కారణమయింది. తాను అధికారిక సమావేశానికి పద్దార్ పట్టణానికి వెళ్లినప్పుడు ఈ 'క్రిమినల్ కుట్ర' చోటుచేసుకుందని ఆ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అమృత్ కోటచ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసులు నమోదయ్యాయి.

## రియల్ ఎస్టేట్‌ను బొందపెట్టిన సీఎం

### కేటీఆర్



**చేవెళ్ల, జూన్ 25 మీడియా టుడే**
'హైదరాబాద్ రియల్‌ఎస్టేట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా గొయ్యితీసి బొంద పెట్టాడు' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒకప్పుడు కోట్ల రూపాయలు పలికిన భూముల ధరలు ఇప్పుడు పూర్తిగా పడిపోయాయని అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్‌పై నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రియల్‌ఎస్టేట్‌ను నమ్ముకుని బతికిన వేలాదిమంది ఇప్పుడు రోడ్డున పడ్డారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. షాబాద్ పరిసరాల్లో ఎకరా రూ.30లక్షలు ఉండేదని.. కేసీఆర్ హయాంలో పరిశ్రమలు రావడంతో ఎకరా రూ.3కోట్లుకు చేరిందని, ఇప్పుడు అమాంతం పడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల ఇళ్లు కూలుస్తూ సీఎం పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 72సార్లు ఢిల్లీకి వెళ్లినా.. 70పైసలు కూడా తీసుకురాలేదని ధ్వజమెత్తారు.

# జలజగడాలకు చెక్!

- తుంగభద్ర సమస్యలపై హైలెవల్ కమిటీ
- కేంద్రం ఆప్షన్లు ఇస్తుంది.. మంచివి ఎంచుకోండి
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సూచన
- దేశంలో డ్యాంల పూడికతీతకు భారీ ప్రణాళిక
- దీంతో తుంగభద్ర సామర్థ్యం 30 శాతం ఎరుగుతుంది
- పరస్పర సహకారంతోనే తుంగభద్రకు 33 కొత్త గేట్లు
- నదుల లింకింగ్‌తో భారత్ ఏకతాటిపైకి: పాటిల్
- ఐకమత్యంతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- ఇచ్చిపుచ్చుకుంటేనే ప్రయోజనం: చంద్రబాబు
- తుంగభద్ర గేట్ల ఆధునికీకరణతో 3 తరాల నీటి సమస్యకు పరిష్కారం: రేవంత్
- రైతుల కోసం సమన్వయంతో పనిచేస్తాం: డీకే

**బళ్లారి/అమరావతి, జూన్ 25 మీడియా టుడే**
తుంగభద్ర నదీ జల వివాద పరిష్కారం కోసం కేంద్రం నేతృత్వంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులతో 'హైలెవల్ కమిటీ (ఉన్నత స్థాయి కమిటీ)' వేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. ఈ కమిటీ 100 రోజుల్లోగా జల వివాదాల పరిష్కార చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. దాదాపు 70 ఏళ్లుగా తుంగభద్ర నీటి కోసం వివాదాలు నెలకొన్న నేపథ్యంలో వాటిని పరిష్కరించడానికి జలశక్తి మంత్రి చొరవ చూపారు. తుంగభద్ర డ్యాంకు ఏర్పాటు చేసిన కొత్త క్రస్ట్ గేట్లను పాటిల్ గురువారం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, డీకే శివకుమార్, ఎ.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. తొలుత 17, 18, 19, 20వ నంబరు గేట్ల వద్ద పూజలు నిర్వహించి.. జాతికి అంకితం చేశారు. అనంతరం డ్యాం దిగువన కొప్పళ జిల్లా మునిరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఏపీ, కర్ణాటక నుంచి పెద్దసంఖ్యలో రైతులు తరలివచ్చారు. తుంగభద్ర సంబంధిత వివాదాల పరిష్కారం కోసం కేంద్రం సీనియర్ అధికారులతో త్వరలోనే ఉన్నత స్థాయి కమిటీ వేస్తుందని పాటిల్ తెలిపారు. ఈ కమిటీ కొన్ని ఆప్షన్లు ఇస్తుందని.. వాటిలో ప్రయోజనం చేకూర్చేవాటిని ఆయా రాష్ట్రాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ ప్రతిపాదనను ముగ్గురు సీఎంలు స్వాగతించారు. దేశవ్యాప్తంగా అనేక ఆనకట్టల్లో 15 శాతానికి పైగా పూడిక పేరుకుపోయిందని, దీంతో నీటినిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని పాటిల్ చెప్పారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూడిక తొలగింపు కోసం కేంద్రం సొంత నిధులతో త్వరలో భారీ ప్రణాళిక అమలు చేయనుందని తెలిపారు. దీని అమలు బాధ్యతను రాష్ట్రాలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. తుంగభద్ర జలాశయంలో కూడా 15శాతానికి పైగా పూడిక పేరుకుపోయిందని.. విజయవంతంగా పూడిక తీస్తే నీటి నిల్వ సామర్థ్యం 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక మధ్య జలవివాదాలు ఉన్నప్పటికీ.. తుంగభద్ర డ్యాం గేట్ల ప్రారంభోత్సవానికి ముగ్గురు సీఎంలూ ఒకే వేదికపైకి వచ్చారని, సహకార భావంతో ముందుకు సాగడం చరిత్రాత్మక పరిణామమని పాటిల్ తెలిపారు. పరస్పర సహకారం, ఆర్థిక మద్దతుతోనే తుంగభద్ర జలాశయానికి అత్యవసరంగా 33 నూతన గేట్లను అమర్చడం సాధ్యమైందని గుర్తుచేశారు. నదీ జలాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాలు సమన్వయంతో.. సామరస్యపూర్వకంగా వివాదాలకు తావులే కుండా పరిష్కరించుకుంటున్నాయని పాటిల్ వివరించారు.

# పెను భూకంపంతో విలవిల..వణికిన వెనెజువెలా

**శిథిలాల కింద వేల మంది.. భారీ సంఖ్యలో మృతులు**

**నిమిషంలోనే 2 భారీ ప్రకంపనలు.. కరాకస్, లా గువైరాల్లో విధ్వంసం**

**కరాక్‌స/న్యూఢిల్లీ, జూన్ 25: మీడియా టుడే**
సెలవురోజు.. సాయంత్రం.. అంతా సందడిగా గడుపుతున్న సమయం.. ఒక్క నిమిషం.. కేవలం ఒకే ఒక్క నిమిషం.. వరుసగా రెండు భారీ ప్రకంపనలు.. ఎటు చూసినా విధ్వంసం.. పేకమేడల్లా కూలిన ఇళ్లు, భవనాలు.. దెబ్బతిన్న విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు.. జనం హాహాకారాలు.. శిథిలాల కింద నుంచి వినిపిస్తున్న ఆర్తనాదాలు.. వారి పరిస్థితిని తలచుకుంటూ కుటుంబ సభ్యుల రోదనలు.. ఎలాగోలా కాపాడుకునేందుకు హడావుడిగా ప్రయత్నా లు.. వెనెజువెలాలో సంభవించిన భారీ భూకంపం దృశ్యాలివి. ఈ విషాదంలో వందలాది మంది మరణించగా, వేలాది మంది గాయపడ్డారు. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకున్నారు. దీనితో ప్రాణనష్టం భారీగా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. గల్లంతైన, ఆచూకీ తెలియనివారి కోసం వెనెజువెలా నిర్వహించే వెబ్‌సైట్‌కు.. భూకంపం తర్వాత గురువారం రాత్రి వరకల్లా 28 వేల మందికిపైగా కనిపించడం లేదంటూ అభ్యర్థనలు అందాయి. భూకంపంతో లా గువైరా ప్రాంతం, రాజధాని కరాకస్ అతలాకుతలంకాగా, మోరన్, ఫాల్కన్ తదితర పట్టణాల్లోనూ తీవ్ర నష్టం జరిగింది. వందలాది భవనాలు కూలిపోయాయి. వేలాది భవనాలు బీటలువారి కూలిపోయే దశలో ఉన్నాయి. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. వెనెజువెలాలో బుధవారం సెలవురోజు.. అంతా సందడిగా గడుపుతున్నారు. సాయంత్రం 6.04 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు) రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో ఒక్కసారిగా భూమి కంపించింది. ఆ ప్రకంపనలు ఆగీ ఆగకముందే కేవలం నిమిషంలోపే మరింత ఉధృతంగా 7.5 తీవ్రతతో మరో భారీ భూకంపం వచ్చింది. ఇళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు.. ఇలా ఎక్కడ, ఎలా ఉన్నవాళ్లు అలా బయటికి పరుగెత్తారు. రెండు భారీ భూకంపాల తర్వాత కూడా స్వల్పస్థాయి ప్రకంపనలు కొనసాగాయి. దీనితో ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఆందోళనతో బుధవారం రాత్రంతా వీధుల్లో, పార్కుల్లో, రోడ్ల పక్కన పార్క్ చేసిన కార్లలో ఉండిపోయారు. వెనెజువెలా రాజధాని కరాక్‌సలోని సిమోన్ బొలివర్ ప్రధాన విమానాశ్రయం దెబ్బతినడంతో మూసివేశారు. భూకంపంతో గురువారం మధ్యాహ్నం వరకు 164 మృతదేహాలను వెలికితీశామని, 971 మంది గాయపడ్డారని వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ వెల్లడించారు. శిథిలాల తొలగింపు, సహాయక చర్యలు వేగంగా సాగుతున్నట్టు తెలిపారు. వెనెజువెలాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.



## ఢిల్లీ వీధుల్లో అడుగడుగునా నా పోస్టర్లే!

**అక్కడ పోటీ చేస్తే పది లక్షల ఓట్లు పడతాయన్నారు**

**2023 నాటి భారత పర్యటనను గుర్తుచేసుకున్న మెలోని**



**న్యూఢిల్లీ, జూన్ 25: మీడియా టుడే**
ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన కొత్త పుస్తకం 'జార్జియాస్ విజన్'లో 2023 నాటి భారత పర్యటనకు సంబంధించిన ఒక విశేషాన్ని పంచుకున్నారు. తన రాకకు స్వాగతం పలుకుతూ ఢిల్లీ వీధుల్లో భారీగా పోస్టర్లు ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. 'నేను ఢిల్లీ వచ్చినప్పుడు రోడ్లపై అడుగడుగునా నా ఫొటోలతో కూడిన పోస్టర్లు కనిపించాయి. నేను తిరిగి వెళు తున్నప్పుడు అదే చిత్రంతో కూడిన పోస్టర్లపై 'భారత్‌ను సందర్శించి నందుకు ధన్యవాదాలు' అని రాసి ఉంది. ఆ పర్యటనలో నాతో పాటు వచ్చిన ఇటలీ ఉప ప్రధాని ఆంటోనియో తజనీ ఆ పోస్టర్లు చూసి ఆశ్చర్యపోయారు. ఢిల్లీ నియోజకవర్గం నుంచి మీరు పోటీ చేస్తే కచ్చితంగా పది లక్షల ఓట్లు సాధిస్తారని ఆయన చమత్కరించారు' అని మెలోని పేర్కొన్నారు. 'రెసినా డైలాగ్' సదస్సుకు హాజరయ్యేందుకు 2023 మార్చిలో, ఆ తర్వాత జీ20 శిఖరాగ్ర సమావేశం కోసం అదే ఏడాది సెప్టెంబరులో ఆమె భారత్‌ను సందర్శించారు. పాత్రికేయుడు అలెశాండ్రో సల్లూస్టీతో ఆమె జరిపిన సంభాషణల ఆధారంగా రూపొందిన ఈ పుస్తకానికి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ముందుమాట రాశారు. పలువురు దేశాధినేతలతో తనకున్న పరిచయాలు, వ్యక్తిగత స్నేహాల గురించి అందులో మెలోని ప్రస్తావించారు.

# సమయపాలన పాటించని ఇరిగేషన్ శాఖ అధికారులు

**సమస్యలు గాలి కదిలేస్తున్న వైనం**

**ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం..**

**జీతాల పట్ల ఉన్న శ్రద్ధ.. విధులు పట్టలేదు అంటున్న సామాన్య జనం...**

**ఉదయం 10:40 నిమిషాలైనా విధులకు రాని అధికారులు..**

**అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు..**

**విధులలో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలనుకున్న ప్రజలు..**




**జగిత్యాల మీడియా టుడే- జూన్ 26**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నీటి పరధులశాఖ( ఇరిగేషన్ )కార్యాలయంలో సమయపాలనను ఉద్యోగులు గాలికొదిలిన తీరుపట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఉద్యోగులు ఇష్ట రాజ్యాంగ విధులకు హాజరవుతున్నారు.. అసలు వీరిని అడిగేవారే లేరా..? అడిగిన వీరు తీరు మారదా అని ఆలోచించాల్సిన సమయం..!గత కొన్ని రోజులుగా ఉద్యోగులు ఆలస్యంగా విధులకు వస్తున్నారని అందిన సమాచారం మేరకు ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్లి పరిశీలిస్తే ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో అడిగేవారే లేనప్పుడు అంతా మన ఇష్ట రాజ్యమే అన్నట్టుగా ఉంది.. అసలు ఏ ఉద్యోగి ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారు కనీసం శాఖ పెద్దలకైనా తెలుసా.. ? లేక తెలిసిన"మాములు"గా వదిలేశారా..? ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నో పనులు పెండింగ్లో ఉంటాయి. వాటిని పరిష్కరించాల్సింది పోయి కార్యాలయానికి ఆలస్యంగా రావడం.. వలన కావలసిన పనులు కూడా తొందరగా అవ్వవు.. ఎంతోమంది కాంట్రాక్టర్లు, మరియు సామాన్యులు నీటిపారుదల శాఖలో తమ పనులు పూర్తి చేసుకోవాలని కార్యాలయానికి వస్తుంటారు.. వచ్చినవారికి అధికారులు రాక కాలి కుర్చీలే దర్శనం ఇవ్వడంతో వారు వచ్చేవరకు అక్కడ వేచి ఉండడం తప్ప వేరే గత్యంతరం లేదు.. ఇవన్నీ నిజాలేనా అని తెలుసుకోవాలనిఇరిగేషన్ శాఖ కార్యాలయానికి వెళ్తేమొదటి రోజు మీడియాకు చిక్కగా క్యాజువల్ లీవ్ పెట్టుకున్న కొందరు అధికారులు వరసగా రెండోవరోజు మీడియాకు చిక్కిన వారిలో మార్పు రాలేదు. 10:40 దాటినా ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి..జగిత్యాల ఇరిగేషన్ కార్యాలయంలో ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..వీరి అలసత్వం మరియు నిర్లక్ష్యం వలనప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . కార్యాలయం వేళలు ప్రారంభమైన గంటలు గడిచినా, ఉదయం 10:40 గంటలు దాటిన తర్వాత కూడా పలువురు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది..జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన తప్పనిసరి అయినప్పటికీ, ఇరిగేషన్ శాఖలో మాత్రం ఆ నిబంధనలు అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగుల తీరుపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయమే ప్రజలను నిరీక్షింపజేస్తే బాధ్యత ఎవరిది?" అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**బీఎల్వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**

**గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 25**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. గురువారం మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా మల్లాపూర్ మండలంలోని ఇందిరా నగర్ గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలోఉన్న గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఏ. డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువతే దేశ భవిష్యత్తు... డ్రగ్స్ రహిత భారత నిర్మాణానికి

# వనపర్తి నుంచి మహా ఉద్యమం జిల్లా అదనపు ఎస్పీ

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 25**

రాజేష్ మీనా,ఐపీఎస్., వేలాది మంది విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ ర్యాలీ - రాజీవ్ చౌరస్తాలో మానవహారం, ప్రతిజ డ్రగ్స్‌పై సమరశంఖం పూరించి "నషా ముక్త్ భారత్"కు వేలాది మంది ప్రతిజ్ఞ యాంటీ డ్రగ్స్ ఫోటో పాయింట్, సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన జిల్లా అదనపు ఎస్పీ, అదనపు కలెక్టర్ జెండా ఊపి భారీ యాంటీ డ్రగ్స్ ర్యాలీకి శ్రీకారండ్రగ్స్ ఒక వ్యక్తినే కాదు. కుటుంబాన్ని, సమాజాన్ని, దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయి. మాదకద్రవ్యాలపై ప్రతి యువకుడు యోధుడిగా మారాలి. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా భాగస్వామి కావాలని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ,రాజేష్ మీనా, ఐపీఎస్., అన్నారు.డ్రగ్స్ రహిత వనపర్తి జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.వనపర్తి, జూన్ -25: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్" వారోత్సవాల్లో భాగంగా, అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్., మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ వినోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. రాజీవ్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాలను దూరం పెడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ ఫోటో పాయింట్, సంతకాల కార్యక్రమంలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు.అనంతరం ఈ వారం రోజులుగా పాఠశాలలు కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్., మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు... కుటుంబాన్ని, సమాజాన్ని, దేశ భవిష్యత్తును కూడా నాశనం చేస్తాయి. ముఖ్యంగా




యువత డ్రగ్స్ అనే మహమ్మారికి దూరంగా ఉండాలి. ఒకసారి ఈ వ్యసనానికి బానిసైతే జీవిత లక్ష్యాలు, విలువలు, కుటుంబ బంధాలు అన్నీ కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రతి విద్యార్థి డ్రగ్స్‌కు 'నో' చెప్పడమే కాకుండా, తన స్నేహితులను కూడా ఈ దుష్ప్రవర్తన నుంచి దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలి. అనుమానాస్పద మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అక్రమ రవాణా గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే 'నషా ముక్త్ భారత్' లక్ష్యాన్ని విజయవంతం చేయగలమని అదనపు ఎస్పీ గారు అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ.. యువతే దేశానికి భవిష్యత్తు. వారి శక్తి, ప్రతిభ సరైన దిశలో వినియోగించబడితే దేశాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుంది. డ్రగ్స్ వంటి దురలవాట్లు యువత జీవితాలను చీకటిలోకి నెట్టివేస్తాయి. ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి యువతలో అవగాహన పెంపొందించాలి. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. సమాజం మొత్తం ఒక్కటిగా ముందుకు వస్తేనే డ్రగ్స్ రహిత, ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించగలమన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు డీసీఆర్బీ డిఎస్పీ,బాలాజీ, జిల్లా యువజన క్రీడల అధికారి, సుధీర్ రెడ్డి, డిఐఈఓ,నరేందర్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి,సుధారాణి, వనపర్తి సీఐ, రత్నం, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, షీ టీం నార్కోటిక్ ఎస్సై, అంజద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, జిల్లా బాలల పరిరక్షణ అదికాకరి, రాంబాబు, జిల్లా సంక్షేమ సూపరిండెంట్ అరుంధతి, చైల్డ్ ప్రొటెక్షన్ డీసీపీయూ అధికారులు, వివిధ ప్రవేట్ పాఠశాలలు, కళాశాలల యజమాన్యం, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 25**

ఇంటింటికి తిరిగి (ఎస్ ఐ ఆర్) ఎన్యూమరేషన్ ఫారంలను పంపిణీ చేస్తున్న బూత్ స్థాయి అధికారులు జులై 1 కల్లా ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తి చేయాలి, ఫారాలను నింపే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం వనపర్తి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీ (29వార్డు), పెబ్బేరు మున్సిపాలిటీ రెండో వార్డులో, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) ద్వారా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జూలై 1వ తేదీలోపు జిల్లాలో ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసే సమయంలో ఓటర్లకు వాటిని పూరించే విధానాన్ని కూడా బీఎల్ఓలు తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించిన తర్వాత తిరిగి సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు కూడా బీ ఎల్ ఓ లతో సమన్వయము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, తహసీల్దార్ లు రమేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఎన్నికల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 26**

మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరే కంగా అంతర్జా తీయ దినోత్సవ ంను పురస్కరిం చుకొని గురువారం స్పెషల్ సబ్ జైలు జగిత్యాల నందు పర్యవేక్షణధికారి మొగిలేష్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించే పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగిత్యాల స్పెషల్ సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి మొగిలేష్ మాట్లాడుతూ మాధక ద్రవ్యాలు ఉపయోగించడం వలన అనేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. మాధక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఖైదిలు మరియు సిబ్బందికి మాధక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ను పర్యవేక్షణ అధికారి చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి

**ప్రమాద రహిత జిల్లానే లక్ష్యం.. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**

**పోలీసుశాఖ సమన్వయంతో సురక్షిత రవాణా వ్యవస్థ కోసం కృషి**

**ప్రజలకు సురక్షితమైన రవాణా సేవలందించడమే లక్ష్యం**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ -24:**

బుధవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి (డీటీఓ) సురేష్ కుమార్ జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., మర్యాదపూర్వకంగా కలిసిపూల మొక్క అందజేశారు. ఎస్పీ రవాణా శాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రజల ప్రాణ రక్షణే పోలీసు శాఖ మరియు రవాణా శాఖల ప్రధాన బాధ్యత. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండటం, అధిక వేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై నిరంతరం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పోలీసు శాఖ, రవాణా శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలుగుతాం. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించి తన భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా కాపాడాల్సిన బాధ్యతని ఎస్పీ తెలిపారు.

# ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు సీట్లు కేటాయించాలి

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మరియు పారా లీగల్ వాలెంటర్ కానుగంటి శ్రీశైలం కురుమ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో 30% సీట్లు పురుషులకు కేటాయించాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాననీ అన్నారు. ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరకక అనేక మంది పురుషులు అవస్థ పడుతున్నారు.ముఖ్యంగా పేద ప్రజలే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తారని అనేకమంది బీపీ షుగర్ ఇతర వ్యాధులతో బాధపడుతూ సీట్లు దొరకక స్థానానికి చేరడానికి కూడా అవస్థలు పడుతున్నారని వీటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో 30% సీట్లు పురుషులకు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాననీ కానుగంటి శ్రీశైలం అన్నారు.

# తుర్కపల్లి మండల కేంద్రంలో సర్ కార్యక్రమం ప్రారంభించిన బిఎల్ఓ

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గురువారం రోజు మండల కేంద్రంలో భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం బిఎల్ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచి సోమల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట జహంగీర్,మహిపాల్ రెడ్డి, బొల్లారం జగదీష్ ,కూరెల్ల బాలకృష్ణ ,రొయ్యల మధు,కోట శ్రావణ్, పుట్ట కృష్ణ, బోయిని జహంగీర్ ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం తెర్యాల గ్రామానికి చెందిన యిరుకుల్ల సునీత కుమార్తె వివాహం ముత్తిరెడ్డిగూడెం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జూన్28న తెలంగాణ ఉద్యమకారుల చలో కోడంగల్

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేప్పటిన జూన్ 28న చలో కోడగంల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందన యాత్రను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుపబడుతుంది.కావున తెలంగాణ అన్ని జిల్లాలలోని అందరు ఉద్యమకారులు వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నేరవేర్చడానికి" జీఓ" పాస్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తేలీయజేయడానికి చలో కోడగంల్ యాత్ర నిర్వహించబోతున్నామని అన్నారు.కావున స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు వేల సంఖ్యలో యాత్రలో పాల్గోని విజయవంతం చేయగలరని ఉద్యమ సాధకులకు మనవి. ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి నాయకులు రాజకీయ విశ్లేషకులు,ప్రజానాయకులు,తెలంగాణ పాటల,నృత్య కళాకారులు,తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నాయకులు అందరు ఆహ్వానితులే అనీ ఈ అభినందన యాత్రను విజయవంతం చేయగలరనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి కోరుతున్నారు.

## పక్కీర్ గూడెం మాజీ సర్పంచ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం పక్కీర్ గూడెం గ్రామం గురువారం రోజు గ్రామ మాజీ సర్పంచ్ గణేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఇటీవల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల నాయకులు, గ్రామ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి

### జిల్లా కాంగ్రెస్ నేత సాయి ప్రభాకర్

**మీడియా టుడే, జూన్ 25, గీసుకొండ**



కేంద్ర ప్రభుత్వం విపరీతంగాఎరువుల ధరలను పెంచి రైతుల నడ్డి విరిచిందని,ఒక్కొక్క బస్తాకు 500 నుంచి 1000 రూపాయలు పెంచిందని, వెంటనే ధరలను తగ్గించాలని జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలనిరైతులు పండించే పంటకు కనీస మద్దతు ధర ఇవ్వడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు ఇంత దారుణంగా ఎరువుల ధరలు పెంచడం ఇది చరిత్రలో మొదటిసారి అని రైతులకు ఘోరమైన పరిస్థితి ఏర్పడిందన్నారు ఇంత దారుణంగా ఒకటే నెలలో మూడు సార్ల ఎరువుల ధరలు పెంచడం దారుణం అన్నారు.ఇప్పటికైనా పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో తగ్గించే వరకు కేంద్ర ప్రభుత్వ రైతంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. రైతులతో కలిసి పోరాటం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభాకర్ హెచ్చరించారు

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం

**అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా**

**అవగాహన కార్యక్రమం- జిల్లా కారాగారశీ, ఖమ్మం.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఏసీపీ శ్రీ రమణ మూర్తి , అర్బన్ సి.ఐ భానుప్రకాష్ హాజరై ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కారాగార సిబ్బంది మరియు ఖైదీలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీధర్ , జైలర్ సక్రూ , డిప్యూటీ జైలర్ హనుమంతరావు , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కండె వెంకటేశ్వర రావు పాల్గొని ఖైదీలకు అవగాహన కల్పించారు.జిల్లా కారాగారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కారాగార అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యులే ఆరోగ్య రక్షకులు

### డ్రగ్స్ నిర్మూలనలో ముందుండాలి జిల్లా ఎస్పీ:

### సునిత రెడ్డి, ఐపీఎస్.,



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 25**

మాదకద్రవ్యాలకు నో చెప్పండి.. జీవితానికి అవును చెప్పండి డ్రగ్స్ నిర్మూలనలో యువ వైద్య విద్యార్థులపాత్ర కీలకమన్న ఎస్పీ వైద్య విద్యార్థులతో, ఎస్పీ యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ, ఫోటో పాయింట్‌లో సంతకాలు ప్రభుత్వ వైద్య కళాశాలలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్పీడ్రగ్స్‌కు 'నో' చెప్పండి... వైద్య విద్యకు, విజ్ఞానానికి, సేవాభావానికి 'అవును' చెప్పండి. ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యమవుతుంది. నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి వైద్య విద్యార్థి ఒక చైతన్య దూతగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్., అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్" వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్ గారితో కలిసి వైద్య విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణలో యువత మరియు వైద్యుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.అనంతరం వైద్య కళాశాల విద్యార్థులు "మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం... ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తాం" అంటూ యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ ఫోటో పాయింట్ వద్ద జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, అధ్యాపకులు, విద్యార్థులు సందేశాత్మక ఫోటోలు దిగడంతో పాటు యాంటీ డ్రగ్స్ సంతకాల కార్యక్రమంలో పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వైద్య విద్యార్థులైన మీరు రేపటి సమాజానికి ఆరోగ్యాన్ని అందించే వైద్యులు. మీరు ఎంచుకున్న వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది. అలాంటి గొప్ప లక్ష్యంతో ముందుకు సాగుతున్న మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్, మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, సంపూర్ణ ఏకాగ్రతతో వైద్య విద్యను అభ్యసించి, నైపుణ్యం కలిగిన వైద్యులుగా ఎదగాలి. మీ చేతుల్లో భవిష్యత్తులో వేలాది మంది ప్రాణాలు ఉంటాయి. అందువల్ల మీ ఆరోగ్యం, మీ వ్యక్తిత్వం, మీ క్రమశిక్షణ, మీ విలువలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, మాదకద్రవ్యాలు ఒక వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు... అతని ఆశయాలను, కుటుంబాన్ని, భవిష్యత్తును కూడా నాశనం చేస్తాయి. వైద్య విద్యార్థులుగా మీరు డ్రగ్స్ వల్ల శరీరంపై, మెదడుపై, మానసిక ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను బాగా అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారు. అందుకే ముందుగా మీరే డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి, మీ స్నేహితులు, సహ విద్యార్థులు కూడా అలాంటి వ్యసనాలకు గురికాకుండా అప్రమత్తం చేయాలని. భవిష్యత్తులో మీరు వైద్యులుగా సేవలందించే సమయంలో డ్రగ్స్ బారిన పడిన యువతకు సరైన వైద్యం, కౌన్సెలింగ్ అందించి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలి. మంచి వైద్యుడు వ్యాధులను మాత్రమే కాదు... సమాజంలోని చెడు వ్యసనాలను కూడా నిర్మూలించే దిశగా పనిచేయాలి. మీ విద్య కేవలం డిగ్రీ కోసమే కాదు... సమాజ ఆరోగ్యాన్ని కాపాడే మహత్తర బాధ్యత కోసం అన్న విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాజేష్ మీనా ఐపీఎస్, వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్, జ్యోతి రెడ్డి, వైద్యకళాశాల ఆర్గనైజర్, డా,హరికృష్ణ, వనపర్తి సీఐ రత్నం, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, నార్కోటిక్ ఎస్సై, అంజద్ అధ్యాపకులు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీపై కేంద్రం సమాధానం చెప్పాలి

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు**

**ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌తో విద్యా విప్లవం.. ఓటరు జాబితాపై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి**

**డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూన్ 25):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం బోడుప్పల్‌లోని తన నివాసంలో నిర్వహించిన ముఖ్య నాయకుల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు శ్రమించి వైద్య విద్యలో ప్రవేశం కోసం సిద్ధమైన లక్షలాది మంది విద్యార్థుల ఆశలు, వారి తల్లిదండ్రుల కలలను నీట్ పేపర్ లీకేజీ మాఫియా ఛిన్నాభిన్నం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత ప్రవేశ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీసిన ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ విద్యకు పెద్దపీట:**

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని వజ్రేష్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందన్నారు. జిల్లాలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, జవహర్ నగర్‌లో రూ.49.15 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మురహరిపల్లిలో రూ.42.90 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంబేద్కర్ నగర్, నారాపల్లి, పోచారం ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా ఉన్నతీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి మించిన నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు ఉచితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు.

**ప్రతి ఓటు విలువైనదే:**

జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అర్హులైన ఒక్కరి ఓటు కూడా కోల్పోకుండా అక్రమ ఓట్లకు తావు లేకుండా చూడాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, దానిని పరిరక్షించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు జలంధర్ రెడ్డి, కూకట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేరీ సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్ప రామారావు, మాజీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు కర్రే రాజేష్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, కీసర మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**-నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.**

**-క్రిటికల్ కేర్ భవనం పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి.**

**-పరిశుభ్రత, పారిశుధ్యం, రోగులకు మెరుగైన సేవలు, మర్యాదపూర్వక వైఖరిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.**

**-ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా విడివోస్ కాలనీలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు.అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే, వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ అధికారులు, తదితరులు వున్నారు.

# ఖమ్మం 'విజయా డెయిరీ' మూసివేస్తే సహించం

**- ప్రభుత్వ ఆస్తుల దోపిడీకి మంత్రుల భారీ కుట్ర! - సొంత డెయిరీల కోసం ప్రభుత్వ సంస్థ నిర్వీర్యం.**

**- డెయిరీ భూములను రియల్ ఎస్టేట్‌కు అప్పగించే పన్నాగం. - అధికారులతో కుమ్మక్కై వరంగల్ నుంచి పాల సరఫరాకు యత్నం.**

**- డెయిరీని అంగుళం కదిపినా ఊరుకోం. - బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి హెచ్చరిక.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా పాడి రైతులకు ఆశాదీపంగా, దశాబ్దాలుగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రతిష్టాత్మక 'విజయా డెయిరీ' అస్థిత్వాన్ని దెబ్బతీసేందుకు పాలకుల స్థాయిలో భారీ కుట్ర జరుగుతోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డెయిరీని ఇక్కడి నుంచి మూసివేసి వరంగల్ నుంచి పాల సరఫరా చేసేందుకు తెరవెనుక ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్న రైతుల ఆవేదనతో బీజేపీ నాయకులు గురువారం అప్రమత్తమయ్యారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో ఉన్న విజయా డెయిరీ ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, డెయిరీని ఇక్కడి నుంచి తరలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని నినాదాలు చేశారు. డెయిరీ మూసివేత వార్తల నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకునేందుకే తాము ఇక్కడికి వచ్చామని, రైతుల ఆరోపణల్లో పూర్తి నిజముందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై నిప్పులు చెరిగారు. తామేదో జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని, గొప్ప ప్రజాపాలన అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న మంత్రులు.. తమ కళ్లెదుటే ప్రభుత్వ డెయిరీని మూసివేస్తుంటే ఎందుకు నిద్రపోతున్నారని ఘాటుగా ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఒక మంత్రి తన సొంత డెయిరీని స్థాపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని, ప్రభుత్వ డెయిరీ ఇక్కడే కొనసాగితే తన ప్రైవేట్ డెయిరీకి రైతుల నుంచి పాల సేకరణ జరగదని, అమ్మకాలకు గండిపడుతుందన్న దురుద్దేశంతోనే ఈ మూసివేత కుట్రకు తెరలేపారని సంచలన ఆరోపణలు చేశారు. పాలకుల కళ్లల్లో ఆనందం చూడటం కోసం కొందరు అధికారులు సైతం వారితో కుమ్మక్కై, ఉద్దేశపూర్వకంగానే డెయిరీలో పాల సేకరణను తగ్గించి, అమ్మకాలు లేకుండా చేసి చివరకు దీనిని 'సిక్ యూనిట్' (నష్టాల్లో ఉన్న సంస్థ)గా ప్రకటించేందుకు సర్వశక్తులొడ్డుతున్నారని వారు తీవ్రంగా దుయ్యబట్టారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే జిల్లాలోని విలువైన ప్రభుత్వ భూములపై అధికార పార్టీ నేతలు రాబందుల్లా కన్నేశారని బీజేపీ నాయకులు ధ్వజమెత్తారు. జిల్లాకే చెందిన భూముల మంత్రి కనుసన్నల్లోనే ఈ కబ్జాల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోందని ఆరోపించారు. ఎక్కడ విలువైన ప్రభుత్వ స్థలాలు ఉంటే వాటిని కంప్యూటర్లలో మాయం చేసి, రాత్రికి రాత్రే తమ బినామీల పేర్ల మీదకు మార్చుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వెలుగుమట్ల ప్రాంతంలోని భూములతో పాటు, సత్తుపల్లిలోని ఫుడ్ పార్కులో ఉన్న 72 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని ఎలాంటి జీఓలు, కనీస ప్రణాళికలు లేకుండానే ప్రైవేట్ కంపెనీలకు అడ్డగోలుగా కట్టబెట్టారని వారు గుర్తు చేశారు. అదే తరహాలో ఇప్పుడు అత్యంత విలువైన విజయా డెయిరీ భూమిని సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవాలనో లేదా తమ బినామీలకు ధారాదత్తం చేయాలనో అధికార పక్షం తీవ్రంగా ప్రయత్నిస్తోందని వారు అనుమానం వ్యక్తం చేశారు.వేలాది మంది పాడి రైతులు, డెయిరీపైనే ఆధారపడి పనిచేసే కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ ఆస్తులను కాజేయాలని చూసే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు బీజేపీ నేతలు 'ఖబడ్దార్' అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన పాలకులు, తమ చేతిలో అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. విజయా డెయిరీ ప్రస్తుతమున్న ఇందిరానగర్ అడ్రస్‌లోనే కొనసాగాలని, అందరం కలిసికట్టుగా దీనిని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. డెయిరీ మూసివేత ఆలోచనలను తక్షణమే విడనాడి, ఇక్కడే పాల సేకరణను, అమ్మకాలను పెంచేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు రాయితీ రుణాలు, డెయిరీ ఫామ్స్ పెట్టుకోవడానికి తగిన ప్రోత్సాహకాలు అందించి పాడి పరిశ్రమను బలోపేతం చేయాలని సూచించారు. కుట్రలను ఆపకపోతే డెయిరీని ఇక్కడి నుంచి ఇంచు కూడా కదలనివ్వబోమని, ఒకవేళ అధికార అహంకారంతో మొండిగా ముందుకు వెళ్తే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉవ్వెత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి బీజేపీ అల్టిమేటం జారీ చేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ, రుద్ర ప్రదీప్, ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు , నాయుడు రాఘవరావు, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ , నకిరేకంటి వీరభద్రం , ఎల్లారావు గౌడ్ , వీరం రాజు, అర్బన్ అధ్యక్షుడు వాకధాని రామకృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి , శాసనాల సాయిరాం , రజినీ రెడ్డి , శ్రీరామనేని మనీ, తాజ్నూత్ భద్రం , దీకొండ శ్యామ్, రీగన్ ప్రతాప్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన గీతం పూర్వ విద్యార్థిని







**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 25 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ (2016–2020 బ్యాచ్) అసాధారణ ఘనతను సాధించింది. ఆమె మొత్తం 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నట్టు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివాలి, ఆమె తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి మరో ఏడు కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను ఇటీవల అధికారికంగా అందుకున్నారు. దీంతో వారి కుటుంబం సాధించిన రికార్డుల సంఖ్య అపూర్వమైన 30కి చేరింది. ఈ ఘనతతో, భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు కలిగిన వ్యక్తిగా శివాలి నిలిచారు. ఒరిగామి, పేపర్ ఆర్ట్ లో తన అసాధారణ ప్రతిభకు గుర్తింపు పొందిన శివాలి, సృజనాత్మకతను అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో కూడిన ఒక అద్భుతమైన ప్రయాణంగా మలిచారు. ఆమె తన తల్లిదండ్రులతో కలిసి ఎంతో శ్రద్ధగా లక్షలాది కాగితపు కళాఖండాలను చేతితో రూపొందించి, వాటి కళాత్మక నైపుణ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించారు. శ్రీవాస్తవ కుటుంబానికి ఈ విజయాలు కేవలం రికార్డుల కన్నా ఎంతో ఎక్కువ. సహనం, కళాత్మక అభిరుచి, కఠోర శ్రమ, కుటుంబ సహకార బలానికి నిదర్శనంగా వారి ప్రయాణం నిలుస్తుంది. ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు గీతం నాయకత్వం, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు శివాలికి, ఆమె కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతల స్ఫూర్తిదాయక సమ్మేళనం ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొస్తున్న ఆమె విజయాల పట్ల వర్సిటీ వర్గాలు ఎంతో గర్వపడుతున్నాయి. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 25, 2026:** ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండల లోని వెంకట రావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశా లలో జాగ్రత్త వహించాలని, ఎలా ంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 25, 2026:** ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## తహసిల్దార్ మంగ



**నడిగూడెం, జూన్ (మీడియా టుడే):-** భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో తేదీ 24-06-2026 గురువారం నుండి ప్రారంభమై జూలై 24 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తహ సిల్దార్ యల్.మంగ తెలిపారు. గురువారం నడిగూడెం మండల వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు నడిగూడెం మండల కేంద్రంలో పోలింగ్ బూత్ 287 నందు ప్రత్యేక ఓటర్ జాబితా ప్రక్రియ సర్ ను తహసిల్దార్ యల్. మంగ గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు లేకుండా చూడటం,మరణించిన వారి ఓట్లను తొలగించడమే ఎస్ఐఆర్ సర్ ముఖ్య ఉద్దేశమన్నారు మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు,తప్పులు లేకుండా బిఎల్ఓ లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ పత్రం అందజేసి అవగాహన కల్పించి ఓటర్ పక్రియ పూర్తి చేసే విధంగా చూడాలన్నారు.ఎస్ఐఆర్ ఫామ్ లో ఓటర్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందిస్తే జరిమానా,జైలు శిక్ష తప్పదని సూచించారు.విధి నిర్వహణలో ఉన్న బిఎల్వోలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని బిఎల్ఓ ల యాప్ లో పొందుపరచాలని సూచించారు.ఓటర్ సవరణ ప్రక్రియ కు బిఎల్ఎ లు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలకృష్ణ,జిపిఓ కోటయ్య, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,మామిడి రామకృష్ణ,బిఎల్ఏ లు వేపూరి సుధీర్ కుమార్,గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి,దున్న సుధాకర్ షేక్ జలీల్, బిఎల్ఓ లు సవిత,కవిత,కాంగ్రెస్ నాయకులు పాతకోట్ల రాము,పందిరి శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు, కుంబజడ శ్రీను, ఓటర్లు బూరుగడ్డ రత్నకుమారి,కత్తి శ్యామల,పాలకి రంగయ్య,తదితరులు పాల్గొన్నారు..

# దళిత వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**దళితుల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అదనంగా 5లక్షల రూపాయలు కేటాయించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు : సిర్పంగి స్వామి**



**మీడియా టుడే వలిగొండ జూన్ : 25** దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత లబ్ధిదారులకు అదనంగా 5 లక్షల రూపాయలు కేటాయించాలని వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజు వలిగొండ మండల కేంద్రంతో పాటు, దాసిరెడ్డిగూడెం లో దళిత వాడల సర్వే సమస్యలపై పోరుబాట పేరుతో జూన్ 25 నుండి జులై 25 వరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిన నేటికీ దళితవాడల పరిస్థితి యదావిధంగా కొనసాగుతుందని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దళితుల జీవితాల్లో ఏమాత్రం మార్పులు రావడంలేదన్నారు. దళిత వాడల అభివృద్ధి ఇంకా దూరంలోనే ఉన్నాయని వెంటనే ప్రభుత్వం దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో దళితులకు ప్రత్యేక కోటా కింద ప్రస్తుతం ఇస్తున్న 5 లక్షలకుతోడు మరో 5 లక్షల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు వృద్ధాప్య పెన్షన్ 55 సంవత్సరాలకే ఇవ్వాలని, అన్ని దళితవార్డుల్లో ప్రభుత్వం వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో పోలేపాక లక్ష్మయ్య, ఇంటి పక్కన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మోరి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, దాసిరెడ్డిగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు కొమ్ము స్వామి, కందుల బాలయ్య, అండాలు, దళిత కాలనీ ప్రజలు పోలేపాక లక్ష్మయ్య, ఎల్లంకి పాండు, బండారి కృష్ణ, రాపోలు కిష్టయ్య, నరసింహ, ప్రకాష్, నరేష్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మా స్కూల్‌లో నే కొనాలి

**-దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు**

**-పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 25 :** వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభమైన తొలిరోజే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు దడ పుట్టిస్తున్నారు. తమ వద్దే పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, టైలు, బెల్ట్‌లు, ఇతర వస్తువులు కొనాలని, బయట కొంటే తమ పాఠశాలలోకి అనుమతించమని హుకుం జారీ చేస్తున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజులు చెల్లిస్తున్నారు. వందల సంఖ్యల్లో ప్రైవేట్ పాఠశాలలు వెలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం పాఠశాలల సంఖ్య పెరుగుతూనే ఉంది. రోడ్డు పక్కనే భవనాలు ఇరుకు గదుల్లో విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. 4 లేదా 5 అంతస్తుల భనాల్లో చిన్నారులను కూర్చొబెడుతున్నారు. ఆ భవనాలకు ఫైర్‌సేఫ్టీ ఉండదు. పొరపాటున జరగరాని ప్రమాదం జరిగితే కనీసం ఫైర్ ఇంజీన్, లేదా అంబులెన్స్ వచ్చే పరిస్థితులు కూడా ఉండవని, అనుకోకుండా ఏదైనా జరిగితే చిన్నారుల పరిస్థితి ఏంటని తల్లిదండ్రులు భయాందోలనకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్య శాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయులకు జన్మదినోత్సవ సత్కారం



**నడిగూడెం, జూన్ 25(మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, స్థానిక వీరాంజనేయ దేవాలయ చైర్మన్, శ్రీ పందిరి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా వారి గృహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మా ఆకాంక్ష. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, మండల శాఖ ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# చదువుకున్నా దక్కని ఉద్యోగం

## కులవృత్తే జీవనాధారమంటూ డిగ్రీ యువకుడి ఆవేదన



**మునగాల జూన్ 25 (మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత నిరుద్యోగ సమస్యకు అద్దం పడుతూ, చదువుకున్న చదువుకు తగిన ఉద్యోగాలు లేక ఓ యువకుడు తన కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న హృదయవిదారక సంఘటన సూర్యాపేట జిల్లాలో వెలుగుచూసింది. జిల్లాలోని మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన మండవ రాంబాబు గౌడ్ ఎంతో కష్టపడి డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని కలలు కన్నప్పటికీ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఆ యువకుడి ఆశలు అడియాసలయ్యాయి. ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రాకపోవడం, ఏం చేయాలో తోచని గందరగోళ పరిస్థితి ఏర్పడటంతో, చివరకు తాను చదువుకున్న చదువును పక్కన పెట్టి తన కుటుంబ సాంప్రదాయమైన తాటి చెట్లు ఎక్కే కులవృత్తినే జీవన ఆధారంగా మార్చుకున్నాడు.ప్రాణాలను పణంగా పెట్టి తాటి చెట్టు ఎక్కుతూ జీవనం సాగిస్తున్న రాంబాబు గౌడ్, తాము ఇంతగా చదువుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని, తమ గౌడ కులస్తుల సమస్యలు ఇంకెప్పుడు మారుతాయని తీవ్ర ఆవేదనతో దీనంగా రోధిస్తున్నాడు. ఎంతో మంది యువకులు ఇలాగే డిగ్రీలు పూర్తి చేసి సరైన ఉపాధి లేక కులవృత్తులపై ఆధారపడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు గౌడ కులస్తుల సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మందమర్రి సింగరేణి హైస్కూల్‌లో ఘనంగా యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు

**ముఖ్య అతిథులుగా హాజరైన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ రమేష్**

**విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన పోలీస్ అధికారులు**



**మందమర్రి / మీడియా టుడే,జూన్ 25 2026:** చదువు ప్రాధాన్యతను, కెరీర్ విలువను వివరించిన వక్తలుమందమర్రి, జూన్ 25:మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్ (కళ్యాణిఖని) ప్రాంగణంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై 'ఈగల్ ఫోర్స్ తెలంగాణ' పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒక భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ , మందమర్రి సీఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో బెల్లంపల్లి ఏసీపీ మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక వంటివారని, అలాంటి విద్యార్థి లోకం గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించాలని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. సరైన కెరీర్ ప్లానింగ్ ద్వారా జీవితంలో అనుకున్నది సాధించవచ్చని ఉద్ఘాటించారు. డ్రగ్స్ సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా యాంటీ డ్రగ్ హెల్ప్‌లైన్ నంబర్ 1908 కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.


**డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ మరియు పోస్టర్ల ఆవిష్కరణ:**

కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి అధికారులు 'మాదకద్రవ్యాలకు నో చెపుదాం - జీవితానికి ఎస్ చెపుదాం' సే నో డ్రగ్స్,యెస్ టు లైఫ్ అంటూ చేతులు చాచి ఘనంగా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే డ్రగ్స్ వల్ల మానవ శరీర భాగాలపై పడే దుష్ప్రభావాలను వివరించేలా రూపొందించిన పలు అవగాహన పోస్టర్లను అధికారులు, పాఠశాల యాజమాన్యం కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ నరేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది , పెద్ద సంఖ్యలో మండలంలోని అన్ని స్కూలు సింగరేణి, కార్మెల్, లిటిల్ ఫ్లవర్,శ్రీ చైతన్య, కృష్ణవేణి, అంటిస్సోరి విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో రాజకీయ పార్టీల సహకారం అవసరం

**కలెక్టర్ దీపక్ తివారి - పొరపాట్లకు తావులేకుండా సమగ్ర సవరణ ప్రక్రియను**

**విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 25:-** జిల్లాలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు చురుకుగా భాగస్వాములు కావాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియను విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కోరారు.గురువారం కలెక్టర్ చాంబర్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో ముఖ్యమని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని, ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి సేకరించి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని వివరించారు.సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, లోపాలు చోటుచేసుకోకుండా రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో సహకరించాలని సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన, మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చూడాలని కోరారు.జిల్లా యంత్రాంగం, తహసిల్దార్లు, ఎన్నికల సూపర్వైజర్లు మరియు సంబంధిత అధికారులు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్లను సమన్వయం చేసి కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డీఆర్వో స్వర్ణలత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ హాలి, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అవేర్‌నెస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 25 :-**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం-2026 సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్" కార్యక్రమాల్లో భాగంగా గురువారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో అవేర్‌నెస్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు.డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం, ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యపరచడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో పోలీస్, ప్రెస్, డాక్టర్స్, అడ్వకేట్స్, రెవెన్యూ మరియు మున్సిపల్ కార్యాలయ జట్లు పాల్గొన్నాయి.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గౌరవ అతిథిగా హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక టీ-షర్ట్‌ను ఆవిష్కరించి, జట్ల మార్చ్‌పాస్ట్‌ను స్వీకరించారు. టాస్ నిర్వహించి మ్యాచ్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న వినూత్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. అలాగే నేటి నుంచి ప్రారంభమైన ా×= ఎన్యుమరేషన్ కార్యక్ర మాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు. క్రీడలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచుతాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుట్టూర్, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఈషా హాస్పిటల్ ప్రతినిధులు వెంకట్ రెడ్డి, భారత్ రెడ్డి, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, యువత, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో

**0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి - నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి**

**ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పోస్టర్ల ఆవిష్కరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 25**
ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియో పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్. అధికారులు ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు. 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలని, ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్థన సమయంలో, నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పిల్లలకు వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు.

**నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి**
జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,33,695 మందికి జూలై (వచ్చే నెల) 13వ తేదీన వేస్తారని, అదే నెల 20వ తేదీ వరకు ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి అందేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని పూర్తి చేసి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.


**వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలి**
జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అన్ని ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఓటరు వివరాల నవీకరణకు ఎస్ఐఆర్ కార్యక్రమం

**జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రత్యేక పునర్విమర్శ.**

**ప్రజలు సహకరించాలని తహసీల్దార్ నాగరాజు విజ్ఞప్తి.**

**భద్రాద్రి కొత్తగూడెం : జూన్ 25 వినోద్ మీడియా టుడే**
చుంచుపల్లి మండలంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఓటరు జాబితాలను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.మండలంలో ప్రస్తుతం 39,587 మంది ఓటర్లు నమోదై ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జాబితాలను నవీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమం నిర్వహణ కోసం 41 మంది బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), వారి పర్యవేక్షణకు నలుగురు సూపర్వైజర్లను నియమించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూర్తిచేయించి సంతకాలతో తిరిగి స్వీకరిస్తారని తెలిపారు.తదనంతరం ఫారాల్లోని వివరాలను సంబంధిత ఆధారాలతో పరిశీలించి, అర్హులైన వారి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేస్తారని చెప్పారు.2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామా మార్పులు, ఇతర సవరణలు చేపట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రత్యేక పునర్విమర్శ కార్యక్రమం కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలు తమ వివరాలను సక్రమంగా అందించి బీఎల్ఓలకు సహకరించాలని తహసీల్దార్ నాగరాజు కోరారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో మండలంలో వంద శాతం ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## నేటి నుంచే ఓటర్ల సవరణ ప్రక్రియ

# ఇంటింటికీ వెళ్తున్న బీఎల్‌వోలు

**ఓటర్లు వివరాలు నమోదు చేసి ఫారమ్ తిరిగి ఇవ్వాలి**

**సంగారెడ్డి జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి),జూన్ 25:**
ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, వార్డులలో బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు రెండు నమోదు ఫారమ్‌లు పంపిణీ చేశారు ఓటర్లు తమ పూర్తి వివరాలను ఫారమ్‌లలో సరిచూసుకుని స్పష్టంగా నమోదు చేసి, ఒక ఫారమ్‌ను తిరిగి బీఎల్‌వోలకు అందజేయాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు (బీఎల్ఏలు) కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఓటర్లలో అవగాహన కల్పించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునే విధంగా అప్రమత్తంగా ఉండి సకాలంలో ఫారమ్‌లు సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# ప్రతి ఓటరు తప్పని సరిగా ఎస్ఐఆర్‌లో ఓటరు గా నమోదు చేయించుకోవాలి

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**



**మునగాల జూన్ 25 (మీడియా టుడే)-:**
మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో. ప్రభుత్వం. ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్ ఐ ఆర్ లో ఓటరు నమోదు కార్యక్రమం. ఎమ్యూనిరేషన్ ఫామ్ ను ఓటరు కు అందించి. కార్యక్రమాన్ని. ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి అర్హులైన ఓటరు ఎస్ ఐ ఆర్ లో ఓటరు గా నమోదు చేయించుకోవాలని అలాగే. ప్రతి ఇంటికి. బీఎల్ వోలు. వచ్చి. ఎమ్యునరేషన్ ఫామ్ లు అందిస్తారని. తదుపరి ప్రతి ఓటరు ఆ ఫామ్ ను నింపి తిరిగి మళ్లీ. అధికారులకు అందించాలని. అలా ఫామ్ నింపి ఇచ్చిన. ఓటర్ కు మాత్రమే తదుపరి ఓటర్ లిస్టులో తమ పేరు ఉంటుందని కావున ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించి అవసరమైన పత్రాలను అందించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో సకాలంలో నమోదు అయ్యేలా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని. అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో. బీఎల్ వో. ఉమ . పంచాయతీ కార్యదర్శి గంద్ర బాలరాజు వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పూడూరులో SIR ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**ఓటరు జాబితా సమగ్ర సవరణలో బీఎల్ఏలు**

**చురుకుగా పాల్గొనాలి: కాంగ్రెస్ నాయకులు**



**పరిగి మీడియా టు డే జూన్ 25 :-**
పూడూరులో ా×= ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులుతెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వే మరియు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షించారు.పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తున్న తీరును పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జరగాలని నాయకులు సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) సంబంధిత బూత్ లెవల్ అధికారులతో (దీూాలు) కలిసి క్షేత్రస్థాయిలో పనిచేస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, సర్పంచ్ ఖిజర్ పాషా, డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, ఆత్మ డైరెక్టర్ అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్? కమిషనరేట్ పరిధిలో ఎస్సైల బదిలీలు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 25 :**
నిజామాబాద్? పోలీస్? కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఎస్సైల బదిలీలు జరిగాయి. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సాయిచైతన్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు ఇన్?స్పెక్టర్లు ప్రస్తుతం వీఆర్?లో ఉన్న సాయన్న నాల్గో టౌన్?కు బదిలీ అయ్యారు. వీఆర్?లో ఉన్న మహిళ ఎస్సై కల్యాణిని నగరంలోని ఒకటో టౌన్?కు ట్రాన్స్?ఫర్? చేశారు. అలాగే వీఆర్?లో ఉంటూ నందిపేట్? పీఎస్?లో అటాచ్?గా పనిచేస్తున్న ఎల్? రాంను బోధన్? పట్టణ పోలీస్? స్టేషన్?కు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారులు వెంటనే ఆయా పోలీస్?స్టేషన్ లలో ఛార్జ్ తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి

**యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలి**

**నషా ముక్త్ భారత్ సప్తాహ్‌లో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పిలుపు**



**సంగారెడ్డిజిల్లా,జూన్ 25 (మీడియా టుడే ప్రతినిధి ):**
మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్ -- 2026" కార్యక్రమంలో భాగంగా మహేశ్వర మెడికల్ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా "నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" పోస్టర్‌ను ఆవిష్కరించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన లలితా కుమారి.. "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధికి కూడా తీవ్ర ముప్పుగా మారుతోంది" అని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.జూన్ 17 నుంచి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలుజూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్--2026" ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.పలువురు అధికారుల పాల్గొనడంఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి, విద్యాశాఖ ప్రతినిధి సిద్ధారెడ్డి, మహేశ్వర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, డీన్, పటాన్‌చెరు ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాములు, బాలల సంరక్షణ అధికారి రత్నం తదితర అధికారులు పాల్గొన్నారు.

## పేదవాళ్ళ సొంతిటి కల ను నెరవేరుస్తున్న "ఇందిరమ్మ ఇంటి పథకం" - టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డిరాష్ట్రం లో ప్రతీ పేదవాడి చిరకాల వాంచ అయిన సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతోందని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారులు సొంతింటి కల ను నెరవేర్చుకున్నారన్నారు. ఇంకా ఇందిర్మమ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ సంగీతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ గణేష్ దేవాలయం హుండీ లెక్కింపు

**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 25**



పటాన్ చెరు నియోజకవర్గంలోని రుద్రారం గ్రామంలో గణేష్ గడ్డలోని గణేష్ దేవాలయం హుండీ లెక్కింపు నిర్వహించారు. 97 రోజులకు హుండీ ఆదాయం =ం. 29,72,351 రూపాయలు వచ్చింది. అన్నదానం హుండీ ఆదాయం =ం. 1,54,838/- రూపాయలు వచ్చింది. హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి రంగారావు, దేవస్థానం ఈవో ఎన్ లావణ్య, దేవస్థానం చైర్మన్ ఏ హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు రుక్మారెడ్డి, నరసింహ గౌడ్, మధుసూదన్ రెడ్డి, భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 25:**




అయిలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ మృతి ధర్యాప్తు వేగవంతం చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని రాయికల్ పద్మశాలి కుల బాంధవులు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో రాహుల్ మృతి కేసు దర్యాప్తులో జరుగుతున్న జాప్యానికి కోరుట్లలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లడుతూ రాహుల్ మృతి దర్యాప్తును వేగవంతం చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, రాహుల్ మృతదేహాన్ని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కుల చంద్రశేఖర్, రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, సామల్ల వేణు, తాటిపాముల అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్-మీడియా టుడే-జూన్ 25:**

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా గొట్ల రాయలింగు, ఉపాధ్యక్షులుగా గొట్ల మధు, కార్యదర్శిగా నాంపల్లిలను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదం మల్లేష్, అమ్ముల రాజు, తిరుపతి, మహేష్, మల్లయ్య, నాగన్న, రాజు, రాజకుమార్, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన




**రాయికల్-మీడియా టుడే-జూన్ 25:**

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నేల సంరక్షణ, సన్న రకాల సాగు, యూరియా బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ జాన్ నేల సంరక్షణకు సంబంధించి రైతులు రసాయనాలను మోతాదుకు మించి వాడటం వలన క్రమేనా నేల సారవంతం తగ్గిపోయి నేలలో రసానిక ఎరువుల సాంద్రత పెరిగిపోయి సూక్ష్మజీవుల మనుగడ అన్నది ప్రశ్నార్థకం అవుతుందని.... తద్వారా క్షేత్రంలో ఎలాంటి పంట వేసిన కూడా ఎరువులకు స్పందించక దిగుబడి తగ్గుతుందని అన్నారు. రసాయనిక ఎరువులను విరివిగా వాడటం వల్ల నేల సారవంతం అనేది తగ్గిపోయి నేలలు నిస్సారంగా అవుతున్నాయని, దీన్ని అధిగమించడానికి పచ్చిరొట్ట ఎరువులు వేయాలని సూచించారు. అలాగే పంట పండించిన పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, రైతులు రాంరెడ్డి, రాజారెడ్డి, మల్లారెడ్డి, కద్దాల లక్ష్మీనారాయణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సంY( SIR ) లో తప్పక పాల్గొనండి

**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు**

**కంది మండలం ఏడ్డుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి**



ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పేదవాళ్ళ సొంతిటి కల ను నెరవేరుస్తున్న "ఇందిరమ్మ ఇంటి పథకం" - టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డిసంగారెడ్డి మున్సిపాలిటీ లోని 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డిరాష్ట్రం లో ప్రతీ పేదవాడి చిరకాల వాంచ అయిన సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతోందని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారులు సొంతింటి కల ను నెరవేర్చుకున్నారన్నారు. ఇంకా ఇందిర్మమ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ సంగీతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండలంలో రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటన

**విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి.**

**గోదావరి వరదల నివారణకు శాశ్వత రక్షణ చర్యలు. - ఆధునిక సాంకేతికతతో జియో ట్యూబ్స్ ద్వారా కరకట్టకు పటిష్ఠ భద్రత.**

**ప్రజలు, రైతులకు వరదల నుంచి దీర్ఘకాలిక రక్షణ కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. - రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జూన్25(మీడియా టుడే)**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రతి ఏటా సంభవించే వరదల కారణంగా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రజల భద్రత, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్‌తో కలిసి సందర్శించి, రామన్నగూడెం వద్ద గోదావరి నది కరకట్ట భద్రత కోసం నూతన సాంకేతికతతో ఏర్పాటు చేస్తున్న జియో ట్యూబ్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో హాస్టల్‌కు నూతనంగా చేరిన విద్యార్థినుల పరిస్థితులను పరిశీలించి, వసతి గృహంలోని మరుగుదొడ్లు, వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. గోదావరి నది ప్రవాహ పరిస్థితులు, కరకట్ట భద్రత, వరదల సమయంలో నది కరకట్ట దెబ్బతినకుండా చేపడుతున్న రక్షణ చర్యలను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులను అడిగి, మ్యాప్ ఆధారంగా గోదావరి ప్రవాహ తీరు, కరకట్ట పరిస్థితులు, జియో ట్యూబ్స్ ఏర్పాటు విధానం, చేపడుతున్న రక్షణ చర్యలపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైన ప్రతి సంవత్సరం గోదావరి వరదల ప్రభావంతో ఏటూరునాగారం, రామన్నగూడెం, మంగపేట, అకినేపల్లి మల్లారం, ఓడగూడెం తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత 10 నుండి 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గోదావరి రక్షణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలతో నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. మంగపేట, రామన్నగూడెం ప్రాంతాల్లో వరద ఉధృతి గ్రామాలపై ప్రభావం చూపకుండా దేశంలోనే అత్యాధునిక సాంకేతికతతో జియో ట్యూబ్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిమిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న తరుణంలో తొలిసారిగా ములుగు నియోజకవర్గంలో అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం వరదల సమయంలో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించే పరిస్థితి రాకుండా దీర్ఘకాలిక, శాశ్వత రక్షణ చర్యలు చేపడుతున్నామని, కరకట్టల వద్ద ఎక్కడైనా బలహీన ప్రాంతాలు గుర్తించిన వెంటనే తాత్కాలిక మరమ్మత్తులతో పాటు శాశ్వత నిర్మాణ పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. మంగపేట ప్రాంతంలో కరకట్ట నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, రామన్నగూడెం వద్ద కూడా అదే తరహాలో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి వరద పరిస్థితులపై పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు నాణ్యంగా ఉండేలా చూడాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో పరిశుభ్రత, భోజన నాణ్యత, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పిరంగి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఐబీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కమిటీల చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సంగారెడ్డి కోసం అందరం కదలాలి

**యాంటీ డ్రగ్ డే ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ పిలుపు**

»»No to Drugs... Yes to Lifeμ' **నినాదాలతో విద్యార్థుల అవగాహన ర్యాలీ**

**సంగారెడ్డి జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి),జూన్ 25.**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో భారీ యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఐబీ వరకు జరిగిన ఈ ర్యాలీలో వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. "చీశ్ శీ ఱతీబస్త్రం...˹వర్ శీ ాఱటవ" అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలను తయారు చేయకపోయినా వాటి వినియోగం ద్వారా ఎంతో మంది యువత వ్యసనాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం ప్రత్యేక అవగాహన కార్యక్రమాల ద్వారా యువతను చైతన్యపరుస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యాసంస్థల ఆధ్వర్యంలో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి ప్రతి ఒక్కరినీ "యాంటీ డ్రగ్ సోల్జర్"గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై అనేక మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్‌కు బానిసలు కాకూడదని హెచ్చరించారు.

**సమాచారం ఇస్తే గోప్యత**

సంగారెడ్డి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా, వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే జిల్లా ఎస్-న్యాబ్ హెల్ప్‌లైన్ నంబర్ 8712656777కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులను ఎస్పీ అభినందించారు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో గ్రామస్థాయి నుంచే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారు హీరోలు కాదని, అత్యంత బలహీన స్థితిలో ఉన్న వ్యక్తులని పేర్కొన్నారు. అలాంటి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం సమాజ బాధ్యత అని అన్నారు. స్నేహితులు చెడు అలవాట్ల వైపు ప్రోత్సహించినా, కుటుంబ సభ్యులు మనపై ఉంచిన నమ్మకాన్ని మరవొద్దని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా ప్రతీ విద్యార్థి తన చుట్టుపక్కల ఉన్నవారికి కూడా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థినులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కీతవారిగూడెం



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 25:**

మండల పరిధిలోనికీతవారిగూడెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే చాంద్ మియా పాడిపంటలతో సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో గ్రామం వర్ధిల్లాలని వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాందిమియా కోరారు. గ్రామంలోకుల మతాలకు అతీతంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని. అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో,వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ ఆలయ ప్రాంగణంలో జరిగినఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే చాంద్ మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని భక్తి పరవశ్యంతో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎస్‌కే చాంద్ మియా మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి నెలకొని ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ ప్రజల సహకారంతో కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలు మరియు నిర్వహణ కమిటీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడగా, గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

మీడియా టుడే
శుక్రవారం, జూన్ 26, 2026

# నార్కోటిక్ డాగ్స్ బృందంతో గరిడేపల్లిలో ముమ్మర తనిఖీలు

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం**

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి శ్రీకాంత్ గౌడ్**



**గరిడేపల్లి మీడియా టుడేజూన్ 25:**
మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. గురువారం నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి గరిడేపల్లి మండల పోలీస్ బృందం మండల కేంద్రము, పరిసర గ్రామాల్లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల కదలికలపై నిఘా ఉంచేందుకు ఈ తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టణంలోని హోటళ్లు, ప్రైవేట్/ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల పరిసరాలు, టీ స్టాళ్లు, కిరాణా దుకాణాలలో నార్కోటిక్ డాగ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మత్తు పదార్థాల విక్రయాలు జరిపినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి, ఇతర డ్రగ్స్ విక్రయాలు మరియు వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.డ్రగ్స్ రహిత మండలంగా మార్చేందుకు వ్యాపారులు, యువత, తల్లిదండ్రులు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నిర్మల్: సారంగపూర్: సాయినగర్ తండాలో కూరగాయల విత్తనాల పంపిణీ



**మీడియా టుడే:** సారంగపూర్ మండలం, సాయినగర్ తండాలో బుధవారం కూరగాయల విత్తనాల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఉద్యానవన శాఖ అధికారి మౌనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు, రాయితీపై విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి మౌనిక మాట్లాడుతూ రైతులు తమ ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను స్వయంగా పండించుకోవాలని సూచించారు. రసాయన రహితంగా ఇంట్లోనే కూరగాయలు సాగు చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ఖర్చు కూడా తగ్గుతుందని ఆమె వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సాబ్లె సరిత దేవి సింగ్, రాథోడ్ , రైతులు తదితరులు ఉన్నారు.

# జీతాల కోసం గ్రామపంచాయతీ కార్మికుల ఎదురుచూపులు

**నెలల తరబడి వేతనాలు బకాయి - ఆర్థిక కష్టాల్లో కార్మికులు**

**పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి: సీఐటీయూ డిమాండ్**




**అనంతగిరి జూన్ 25 మీడియా టుడే - :అనంతగిరి, జూన్ 25:**
అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నెలల తరబడి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు గ్రామాల్లో వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యసంతాపురం గ్రామపంచాయతీలో ఆరు నెలలుగా, త్రిపురవరం గ్రామంలో నాలుగు నెలలుగా జీతాలు అందలేదు. అలాగే శాంతినగర్, ఖానాపురం, అజ్మీర్ తండా గ్రామాల్లో రెండు నెలల వేతనాలు బకాయి ఉన్నట్లు సమాచారం. వేతనాలు రాకపోవడంతో నిత్యావసర ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు నిర్వహించడం కష్టంగా మారిందని కార్మికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుండు సురేష్ డిమాండ్ చేశారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఓటరు సవరణ లో ఆర్ ఐ రాజు



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 25**
భూపాలపల్లి నియోజకవర్గం, గణపురం మండల కేంద్రంలో , బూత్ నెం. 141, ఎర్రమ్మ గడ్డ పరిధిలో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు సవరణ కార్యక్రమం జరుగుతోంది. ఆర్ ఐ రాజు మాట్లాడుతూ తాసిల్దార్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలోబూత్ నెం. 141 పరిధిలోని బిఎల్ఓ కు ఓటర్లందరూ ఇంటికి వచ్చిన బీఎల్ఓ కి సహకరించి, మీ వివరాలను సరిగ్గా నమోదు చేయించుకోవాలని అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం అనాహర్లు పేర్లు తొలగించడం ప్రధాన ఉద్దేశం మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి అవసరం అయితే పేరు నమోదు సవరణలు లేదా మార్పు వెంటనే పూర్తి చేసుకోండి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా వ్యవహరించాలి ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలం మీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో ఆకు దారి మల్లేష్ బి ఎల్ ఓ ఆలూరి కోమల ఓటరు తిక్క వసంత తదితరులు పాల్గొన్నారు
అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి జాబితాలో చేర్చాలి

# మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్25 (మీడియా టుడే):**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది బిఎల్ ఏలతో కలిసి దస్నాపూర్, హడుక్కో కాలనీలలో ఓటరు జాబితాలను ప్రారంభించి ,ఇంటింటికీ వెళ్లిపరిశీలించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చూడాలని బీఎల్ఏలకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, సాలం బిన్ అహ్మద్, బాలకృష్ణ, వార్డు ఆఫీసర్ మానుష , బీఆర్ఎస్ నాయకులు అశోక్, సాయి , బీఎల్ఏ లు లక్ష్మీ, భాగ్యలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్

**- విద్యార్థులకు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐ.పి.ఎస్ సూచన”**

**“మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దు ... సమాచారం ఉంటే వెంటనే 1908/112కు తెలియజేయండి**

**-- జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐ.పి.ఎస్”**

**కాగజ్ నగర్ లోని ఫాతిమ హై స్కూల్ నందు డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**డ్రగ్స్ అవగాహన కోసం షార్ట్ ఫీలిమ్స్ ద్వారా ప్రదర్శన**



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా//కాగజ్‌నగర్( మీడియా టుడే )**
పట్టణంలోని ఫాతిమా హై స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ అనేవి వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరులో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. విద్యార్థి దశలో నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు.అలాగే ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు లేదా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే వెంటనే 1908 డ్రగ్స్ కంట్రోల్ హెల్ప్‌లైన్, 112 ఎమర్జెన్సీ నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్‌ను విద్యార్థులకు ప్రదర్శించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో, వాటికి దూరంగా ఉంటేనే విజయవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని చిత్రాల ద్వారా వివరించారు. అనంతరం “చీూ ˒శీ ఇ=ఖ+ూ,¯వం ˒శీ ూఱటవం” అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరీ, పాఠశాల మేనేజర్ మెరిటా, ఉపాధ్యాయులు, ఇన్స్పెక్టర్స్ ప్రేమ్ కుమార్, కుమార స్వామి , సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**దోమల నివారణ, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 25**
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రతి శుక్రవారం “డ్రై డే” కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించి దోమల వ్యాప్తిని నిర్మూలించాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో డెంగ్యూ నిర్ధారణ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించాలని, పరీక్షలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను(జిల్లావ్యాప్తంగా ప్రతి రోజు 330 పరీక్షలు) పూర్తి చేయాలని తెలిపారు. ర్యాపిడ్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలిన కేసులను వెంటనే తదుపరి నిర్ధారణ పరీక్షలకు పంపించడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ బృందాలను చురుకుగా పనిచేయించాలని ఆదేశించారు. పాముకాటు చికిత్సకు అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అన్ని ఆసుపత్రుల్లో తగిన మోతాదులో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వంట చేసే వారికి టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం నిర్ధారించాలని ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు, ఎక్స్‌రేలు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలు, టీబీ రోగుల కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ప్రతి గర్భిణిలకు సంబంధించి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని, అవసరమైన ఏఎన్‌సీ పరీక్షలు, స్కానింగ్‌లు పూర్తిచేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని పేర్కొంటూ, అలాంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి వారికి అవసరమైన మందులు, పోషకాహార సలహాలు అందించి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సాయి నాథ్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్8 ఓ, ఇతర వైద్య అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ఎంఆర్ ఓకి వినతి పత్రం

**దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్**



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్25( మీడియా టుడే)**
రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వరరావు గారికి మెమోరాండం సమర్పించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కోయగూడెం ఎల్లాపూర్ శివారులోని 105 సర్వే నెంబర్లు గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పేదల భూములకు పట్టాలు ఇవ్వకుండా ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇంత నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని వీరికి వెంటనే పట్టాలు ఇవ్వాలని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా విధానాల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వాలు కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టలేకపోయారని మరొకవైపు పకృతి వైపరీత్యాలతో రైతులు అధోగతి పాలైతే గత ఏడాది వేసంగి సీజన్లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం జిల్లా వ్యాప్తంగా ఐదు కోట్ల పైచిలుకు ప్రభుత్వం మంజూరు చేస్తే ఇంతవరకు రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి వేయడం లేదని అవి వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని. ఇంత రాద్ధాంతం జరుగుతున్న రైతుల ఖాతాల్లో వెయ్యలేదంటే ఇదేనా రైతు ఆదాయాన్ని పెంచడం అంటారా? మరొకవైపు ఎరువుల ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రభుత్వాన్ని దుయపడ్డారు.

**మా దగ్గర స్మార్ట్ ఫోన్ లేవు ఉన్న సిగ్నల్ రాదు**

యూరియా కొరకు యాప్ తీసుకొచ్చారని యాప్ చూడడానికి అందరి వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని. ఒకవేళ ఉన్న సిగ్నల్స్అంతంత మాత్రంగానె ఉంటాయని పాత పద్ధతిలోనే ఎరువులు అందజేయాలని. పెంచిన ధరలు తగ్గించాలని. రైతులకు డిస్కం పేరుతో వ్యవసాయ బోర్లకు స్మార్ట్ మీటర్లు అమర్చాలని చూస్తున్నారని అది వెంటనే ఉపసంహరించుకోవాలని. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణాలు ఇవ్వాలని. నకిలీ విత్తనాలు. పురుగు మందులను అరికట్టాలని. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని. సాదా బైనామా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని. భూభారతి రెవెన్యూ రికార్డులో కాస్తు కబ్జా కాలాన్ని వెంటనే పునరుద్ధరించాలని. రైతు రుణాలు మాఫీ చేయాలని. సన్నధాన్యానికి ఇస్తానన్న క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందరికీ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎండి యాకూబ్. మండల కమిటీ సభ్యుడు బండారి నరసింహులు. కైరుల్లా.గుండపు నాగులు. పుట్ట రాజయ్య. జూపాక నరసయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కమ్మ సేవా సమితి కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**పదవి విరమణ చేశానే గానీ, పెదవి విరమణ చేయలేదు....**

**సంపాదించిన జ్ఞానం యువతరానికి అందించేందుకు కృషి చేస్తున్న**

**అందరినీ కలుపుకుపోవడమే సామాజిక ధర్మం వెంకయ్య నాయుడు.**



**కోదాడ, జూన్ 25 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని దుర్గాపురం వై జంక్షన్ వద్ద కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు గురువారం ఘనంగా ప్రారంభించారు. కోదాడకు చేరుకున్న ఆయనకు సమితి నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, తాను పదవి విరమణ చేశానే గానీ పెదవి విరమణ చేయలేదని వ్యాఖ్యానించి సభికులను ఆకట్టుకున్నారు. తాను సంపాదించిన జ్ఞానాన్ని యువతరానికి అందించేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని తెలిపారు. మంచి పనులు చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. “సర్వేజనాః సుఖినో భవంతు” అనే భావనతో సమాజం వసుధైక కుటుంబంగా ఉండాలని ఆకాంక్షించారు.సంపదకు మనం ధర్మకర్తలమని, ప్రతిఫలాపేక్ష లేకుండా చేసే పనినే ధర్మమని పేర్కొన్నారు. ఇష్టపడి, కష్టపడి పని చేస్తే ఎవరూ నష్టపోరని యతి ప్రాసలతో ప్రసంగాన్ని రంజింపజేశారు. ఆవు, చెట్టు పరులకు ఉపకారం కోసం జీవిస్తాయని, మనుషులు కూడా సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రకృతిని ప్రేమించి కాపాడాలని, ప్రస్తుతం ప్రకృతి పరితపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. “నేచర్ అండ్ కల్చర్ ఫర్ ఎ బ్రైట్ ఫ్యూచర్” అనే సందేశాన్ని అందించారు.కులం ఉండవచ్చుని, కానీ కులపిచ్చి ఉండకూడదని స్పష్టం చేశారు. సేవా భావంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను న్యాయవాదిగా మారాలనుకున్నప్పటికీ, అత్యవసర పరిస్థితుల ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన బాల్య జీవితంలోని పలు సంఘటనలను సభికులతో పంచుకున్నారు.రాజకీయాల్లో ఉన్నవారు తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయాలని వెంకయ్య నాయుడు చేసిన సూచనలను ప్రస్తావిస్తూ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ కోవకు చెందిన నాయకుడని వెంకయ్య నాయుడు ప్రశంసించారు. కళ్యాణ మండప నిర్మాణానికి భూరి విరాళాలు అందించిన దాతలను అభినందించిన ఆయన, సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సేవా సమితి సామాజిక సేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కాకతీయ కాలం నుంచి కమ్మ సామాజిక వర్గం చరిత్రాత్మక ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద మరియు బలహీన వర్గాలకు అండగా నిలవాలని సూచించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ వివిధ ఉన్నత పదవులు చేపట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తన నియోజకవర్గానికి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమ్మ సామాజిక వర్గం గత ఎన్నికల్లో తన విజయానికి ఎంతో కృషి చేసిందన్నారు. కాకతీయ సేవా సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సేవా సమితి చేసే కార్యక్రమాల్లో తన వంతు తన సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాకతీయ కమ్మ సేవా సమితి బాధ్యులు, దాతలు, ప్రముఖులు, సభ్యులు, వివిధ రంగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.అనంతరం సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిభ కలిగి న విద్యార్థులకు మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, సంఘం కోదాడ అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, ఉపాధ్యక్షులు మార్తి మాధవరావు, సంయుక్త కార్యదర్శి కనగాల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్సీ తొండాపూ దశరథ జనార్దన్ రావు, మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కమ్మ సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం కట్ట మైసమ్మ దేవస్థానంలో ఘనంగా బోనాల ఉత్సవం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు

శేఖర్, కార్పొరేటర్ మేడల మల్లికార్జున్ పాల్గొననున్నారు

- భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న అమ్మవారి బోనాల కార్యక్రమం



**ఉప్పల్, జూన్ 25 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం ఎర్రకుంటలోని శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవస్థానంలో నిర్వహించనున్న బోనాల మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాచారం శాంతి సైజింగ్ శేఖర్, కార్పొరేటర్ మేడల మల్లికార్జున్ పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ బోనాల వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమ ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ నాచారం కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్, ఉద్యమ నాయకుడు ఐలేని మహేష్ పర్యవేక్షిస్తున్నారు.

# ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి

ఫారాలు నింపడంలో బూత్ లెవెల్ అధికారులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం పరిధిలో పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్:మీడియా టుడే, జూన్ 25:** ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 71 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారి ఎన్యూమరేషన్ ఫారాలు గురువారం పంపిణీ చేస్తుండగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న పలువురితో మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారంలో అన్ని వివరాలు నింపాలని, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో బీఎల్ఓలకు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ వరకు తమ పరిధిలో ఓటర్ జాబితాలో ఉన్న వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని ఆదేశించారు. జూలై 24వ తేదీలోగా తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు.

# డార్మటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ప్రొసీడింగ్


PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, JAGTIAL

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 26**

మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆనందం వ్యక్తం చేశారు.

# సైనిక్ స్కూల్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి - ఎస్సై. రామ్మోహన్.



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 25, మీడియా టుడే.** ఖానాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్‌నగర్ సైనిక్ స్కూల్‌లో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైనిక్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందిస్తూ సమాజానికి ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తోందని ఎస్సై రామ్మోహన్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ఇందిరమ్మ ఇంటి కల సాకారం

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్

సొంతింటి కల నెరవేర్చిన మంత్రి సీతక్కకు, ప్రభుత్వానికి లబ్ధిదారుల ప్రత్యేక కృతజ్ఞతలు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం: వసంత శ్రీనివాస్

**ములుగు జిల్లా**



**ఏటూరునాగారం గోగుపల్లి జూన్25(మీడియా టుడే)**

సొంత గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి వారి సొంతింటి కలలను సాకారం చేస్తోందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ (=సూ) డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన సుంకర్ రెడ్డి- సంధ్యారాణి దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు శివపురం సర్పంచ్ దబ్బ సరోజనతో కలిసి వసంత శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై, లబ్ధిదారుల కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**సీతక్కకు కృతజ్ఞతల వెల్లువ**

ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సకల వసతులతో నిర్మించుకున్న తమ నూతన గృహంలో అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబం ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ సొంతింటి కలను నిజం చేసారని ప్రజా ప్రభుత్వం కి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించడమే అధికారుల ధ్యేయంగా ఉండాలి

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలులో నిజామాబాద్ జిల్లా భేష్

సమీక్ష సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా

ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం

ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలి




**నిజామాబాదు జూన్25 (మీడియా టుడే ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యోగితారాణా ప్రశంసించారు. ఒక్కో శాఖ వారీగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో పాటు మానవీయ కోణంలో వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని, ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తేవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించగా, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా విచ్చేశారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాల గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాల ప్రగతి నివేదికను తిలకించిన స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా, జిల్లా కలెక్టర్ ను, ఆయా శాఖల అధికారులను అభినందించారు. జిల్లాలో ఒకే రోజు 3304 ఇందిరమ్మ గృహాలలో లబ్ధిదారులచే సామూహిక గృహ ప్రవేశాలు చేయించడం, ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విస్తృత స్థాయిలో శ్రమదానం నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఆరోగ్య శిబిరాలు, స్పెషల్ క్యాంప్ లు చేపట్టడం, ట్రాన్స్ జెండర్ల సమస్య పరిష్కారానికి కలెక్టర్ మానవీయ కోణంలో చొరవ చూపుతూ కృషి చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకం అని అన్నారు. దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, ఆ దిశగా ఎంతో సమర్ధవంతులైన జిల్లా అధికారులు కృషి చేస్తూ, నిజామాబాద్ కు విశిష్ట గుర్తింపు తెస్తారనే నమ్మకం ఉందని అన్నారు. తాను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా కొనసాగిన సమయంలో ఉపాధి హామీ, ఈ-నామ్, హరితహారం తదితర కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు నిజామాబాద్ ను అగ్రభాగాన నిలిపారని, జాతీయ స్థాయిలో అవార్డులు వరించాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇదే తరహాలో కృషి చేస్తూ, జిల్లా యంత్రాంగం ప్రతిష్టను ఇనుమడింపజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ప్రజలకు పాలనను చేరువ చేసేందుకే ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును రాష్ట్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, అద్దె బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని, ఆయా ప్రాంతాలలో మెరుగైన విద్యా విధానం గురించి అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో కూడిన బృందాలను దేశ, విదేశాలకు సైతం పంపిందని గుర్తు చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను సర్కారు బడులలో అందించేలా కోట్లాది రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నెలకొల్పుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాలలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వచ్చే నాలుగు నెలలలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా టెక్ట్స్ బుక్కులు, నోట్ బుక్కులు, యూనిఫారంలతో పాటు ఇతర సదుపాయాలను కూడా ప్రభుత్వం సమకూరుస్తోందని వివరించారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ, ప్రభుత్వ బడుల పట్ల వారిలో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ బడులలో పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 10 ప్రధాన అంశాలపై జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారంలో భాగంగా అన్ని శాఖలలో పెండింగ్ ఫైళ్లు పరిష్కరించామని, అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణలో, రైతులకు బిల్లుల చెల్లింపుల్లో నిజామాబాద్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని, కొత్త రేషన్ కార్డులు మంజూరు, మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించడం జరిగిందని, ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేశామని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ ఆర్డీఓ సందీప్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన నందమూరి రామకృష్ణ



**కోదాడ జూన్ 25 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణం తమ్మర బండ పాలెంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో ఎన్టీఆర్ కుమారుడు రామకృష్ణ బాబు, ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ , కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీలా, సామినేని రమేష్,కట్టా సతీష్, తూనం వేంకటేశ్వర రావు,నిర్వాహకులు ,నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ కోదాడ టౌన్ అధ్యక్షులు షేక్ మీరా పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పెట్టినా ఇంత భారీగా ప్రజలు తరలి వచ్చారంటే అన్న కి ప్రజల్లో ఉన్న ప్రేమ ఎంతో తెలుస్తోంది. ఎన్టీఆర్ లాంటి నాయకులు మరొకరిని ఊహించలేం ఎన్నేళ్లయినా ఆయన ప్రజల గుండెల్లో ప్రజా నాయకుడిగా గుర్తుండిపోతారు. రాజకీయాల్లో ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చారు. అవి ఇప్పటి నేతలు అనుసరించడం ఎన్టీఆర్ దార్శనికతకు నిదర్శనం,తరతరాల ప్రజలు తెలుసుకోవాల్సిన చరిత్ర అన్నగారిది. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా జరిపిన తమ్మరబండపాలెం టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.నందమూరి మోహన కృష్ణ మాట్లాడుతూ"తెలుగు జాతి ఆరాధ్య దైవం, మా నాన్నగారు ఎన్టీఆర్ గురించి అందరూ చెబుతుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. సినీ రాజకీయ రంగాలలో ఆయన ప్రజలను మెప్పించిన వ్యక్తి. రాష్ట్ర రాజకీయాలలో పేదవాళ్ల ఆకలి తెలిసిన వ్యక్తి కాబట్టి ఎన్నో మార్పులు తీసుకొచ్చి పేదవారి దైవంగా ఆయన నిలిచారు. ఆడవారికి ప్రత్యేక హక్కులు,అలాగే ఆస్తులలో వాటాలు ఉండాలని గుర్తించిన వ్యక్తి. ఇప్పుడు దేశం అంతటా మనం ఆ మార్పును చూస్తున్నాము. ఈ సందర్భంగా ఆయనను మరోసారి స్మరించుకుంటున్నాను. 1982 సంవత్సరంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బిజిగా ఉంటు ప్రజలై నాకు ముఖ్యం అని నా వివాహానికి కార్యక్రమాన్ని ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు అని అ సందర్భాన్ని గుర్తు చేశారు.కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతిని ఉన్నత స్థాయిలో నిలబెట్టిన వ్యక్తి నందమూరి ఎన్టీఆర్. ఆయనను ఆరాధించని తెలుగువారు, పూజించని తెలుగువారు ఎవరు ఉండరు. ఎన్ని తరాలు మారిన ఒక్కరే ఎన్టీఆర్. రాష్ట్రంలో రాజకీయాలను ఒక మలుపు తిప్పిన వ్యక్తి ఆయన. రాష్ట్రానికి విపత్తు వచ్చిన ప్రతిసారి రాష్ట్రం కోసం, దేశం కోసం ముందున్న వ్యక్తి. స్వార్ధం తెలియని వ్యక్తి. ఐక్యమత్యమే మహాబలం అని నమ్మిన వ్యక్తి. చిత్ర పరిశ్రమలో ఎవరికీ కష్టం వచ్చినా వారి కోసం నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ ప్రజలను దేవుళ్ళుగా చూసిన వ్యక్తి అని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు మాట్లాడుతూ ఆయన పార్టీలో ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరారు. ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. తెలుగువారికి ప్రపంచమంతటా ఒక గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్" అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సేదేశ్వరరావు , సామినేని రమేష్,వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు, నందమూరి అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ఆరు లక్షలు వసూలు -న్యాయం చేసి డబ్బులిప్పించాలని బాధితుల వేడుకోలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** అబ్రాడ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆరు లక్షల వరకు వసూలు చేసి, ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరిస్తున్న సలీం అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని బాధితుడు సోందుమియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోందుమియా మాట్లాడుతూ ఖమ్మం దానవాయిగూడెంకు చెందిన ఇమామ్ కొడుకు సలీం కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నాడని, తమకు తెలిసిన ఏజెన్సీకి డబ్బులు చెల్లిస్తే అబ్రాడ్ వెళ్లవచ్చని నమ్మబలికినట్లు తెలిపారు. తన అల్లుళ్లకు ఉద్యోగం వస్తుందనే ఆశతో సలీం చూపించిన కన్సల్టెన్సీ వారి ఖాతాకు తన సతీమణి పేరుతో ఎస్‌బిఐ బ్యాంక్ నుండి దఫాల వారీగా గబుదాబీ కమర్షియల్ బ్యాంక్ ఖాతా నెంబర్ఏ ఇ310030000499477208001కు ఇద్దరికి చొప్పున ఆరు లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆరు నెలలైనా ఉద్యోగం ఇవ్వకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అడుగగా తనకు ఇవ్వలేదు, కన్సల్టెన్సీ వారిని అడగండి అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. కన్సల్టెన్సీ వారిని అడుగగా తమకేం సంబంధం లేదని, సలీంను అడగాలని చెప్పినట్లు తెలిపారు. ఇటీవలనే సలీమ్ ఖమ్మంవచ్చాడని, తాము నిలదీయగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకో దంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమను మోసం చేసిన సలీమ్‌తో పాటు అతని తండ్రి ఇమామ్‌పై చర్యలు తీసుకుని తమ డబ్బుల్ని తమకు ఇప్పించాలని వేడుకున్నాడు. లేకుంటే తనకు చావే గతి అని, తాను వడ్డీకి అప్పుతెచ్చి డబ్బులు ఇచ్చినట్లు వాపోయాడు. ఈ సమావేశంలో సోందుమియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో పెంపుడు కుక్క బలి



**కోదాడ, జూన్ 25 (మీడియా టుడే)-:** కోదాడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన ఒక జంతుప్రేమికులు గత పదిసంవత్సరాలుగా ప్రేమతో పెంచుకుంటున్న పెంపుడు కుక్కపై గురువారం ఉదయం వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచాయి. మెడ పొట్ట పై లోతైన గాయాలై రక్తపు మడుగులో పడి ఉన్న కుక్కని హుటాహుటిన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించారు. గాయపడిన కక్కను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్, పొట్టలో తీవ్రగాయం కారణంగా కండరాలు చిందరవందరగా ఛిద్రమై ఊపిరితిత్తులు. కార్జం బైటకు వచ్చి, దొబ్బల నుండి గాలి నేరుగా బైటకు వస్తూ శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండడం మరియు మెడ చుట్టూ గాయంతో చర్మం తొలగి మెడ ఎముకలు బైటకు వచ్చి ఉన్నాయని, శస్త్ర చికిత్స చేసేంతవరకూ కుక్క ప్రాణాలతో ఉండలేదని, అలాగని శస్త్ర చికిత్స చేయకపోయినా ఎక్కువ సేపు బ్రతికే అవకాశం లేదని చెప్పడంతో, యజమాని ఏమైతే అదవుతుంది, శస్త్ర చికిత్స చేయమని అడిగారు. శస్త్ర చికిత్స ఏర్పాట్ల అనంతరం పొట్ట గాయం వద్ద చర్మం తెరిచేలోగా కుక్క చనిపోయింది . అల్లారుముద్దుగా పెంచుకున్న యజమాని కన్నీరుమున్నీరవుతూ గ్రామాల్లో వీ ది కుక్కల నియంత్రణ పకడ్బందీగా చేపట్టి పెంపుడు జంతువులని, ప్రజలను కాపాడాలని గ్రామపంచాయతీలకు విజ్ఞప్తి చేశారు.

మీడియా టుడే
శుక్రవారం, జూన్ 26, 2026

# బాధితులను నష్టపరిహారం ఇచ్చేవరకు రోడ్డు పనులు ప్రారంభించవద్దు

**నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.**



నారాయణఖేడ్: పట్టణంలోని రోడ్డు వెడల్పు చేస్తామని నోటీస్ తెచ్చి భయాందోళన చేయకుండా వారి నష్టపరియం ఇచ్చి ఆదుకోవాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి గురువారం వినతి పత్రం అందజేశారు. వ్యాపారస్తులు మరియు నిర్వస్తులు అందరు కలిసి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కార్యాలయంలో తమకు జరుగుతున్న అన్నయ్యని వివరించారు. మేము ఎంతో కష్టపడి ఇండ్లు కట్టుకున్నామని వారి యొక్క సదకాలు బాధ కలిగిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కనీసం నోటీస్ లో పేరు లేకుండా ఎలా నోటీసులు ఇస్తారని మరి మండిపడ్డారు. అధికారులు అధికార పార్టీకి తత్వ మారకుండా నష్టపోతున్న వ్యాపారులకు ఇంటి నిర్వస్తులకు పేరు ఇంటి నెంబరు రాసి నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు వెడల్పు లో భాగంగా కోల్పోతున్న స్థలము ఇల్లు గాని వారికి నష్ట పరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభిస్తే ఆందోళన చేస్తామని అన్నారు. మేము అభివృద్ధికి అడ్డుపడడం లేదని మరియు రోడ్డు వెడల్పుల నష్టపోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నామని తెలిపారు. లేనిపక్షంలో పట్టణంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజనీకాంత్, మంగల్పేట్ చెందిన వ్యాపారులు వివిధ గృహ సంబంధించిన నిరసితులు పాల్గొన్నారు.

# శానిటేషన్ మరియు స్వీపింగ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

## -జిల్లా కోఆర్డినేటర్ ఎం సునీత.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లాలోని ఖమ్మం డిగ్రీ కళాశాల, టేకులపల్లి,అంబేద్కం ,దానవాయిగూడెం ,కూసుమంచి ,మధిర, నేలకొండపల్లి , అడవిమల్లేల,ఎర్రుపాలెం, కల్లూరు,వైరా, తిరుమలాయపాలెం సత్తుపల్లి ,మధిర, పాఠశాల కళాశాలలో స్వీపింగ్ తో పాటు శానిటేషన్ నిర్వహణపై అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎం.సునీత ఓ ప్రకటనలో తెలిపారు ఈ విద్యాసంవత్సరం నకు సంబంధించిన టెండర్ల దరఖాస్తు ఫారాలు ఈనెల 27నుండి 29వ తేదీ వరకు పని దినములలో టేకులపల్లి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ జూనియర్ కళాశాల బాలికల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు మొత్తాన్ని ఎస్బిఐ బ్యాంకులో డీడీ రూపంలో చెల్లించాలని సూచించారు 30వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్లను తెరవనున్నట్లు తెలిపారు.

# ఉప్పలపహాడు గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఉప్పలపహాడ్ గ్రామంలో ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహాయ సహకారాలతో గురువారం రోజు ఉదయం 9 గంటలకు సిసి రోడ్డు పనులు సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో ఐలయ్య సహకారంతో గ్రామంలో ఎక్కడ కూడా మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్లు వేస్తానని చెప్పడం జరిగింది.దానికి గ్రామ ప్రజలు ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి, వార్డు సభ్యులు గంధమాల అయోధ్య, చిన్నం శ్రీనివాస్,రాంపక నరసయ్య, తీగల స్వప్న, లోడే సునీత,గ్రామపంచాయతీ కార్యదర్శి నిడిగొండ శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి మర్యాల వెంకటేశ్వర్లు గుప్త, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తీగల అశోక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లోడే శ్రీకాంత్,మాజీ వార్డు సభ్యులు తీగల బిక్షం , లోడి రేణుక,కారోబార్ కడకంచి ఆంజనేయులు,జెట్టి యాదయ్య, గ్రామస్తులు పాల్గొని ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# లక్ష్మీ గణపతి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవం ప్రత్యేక పూజలలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ 25:**

హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీలోనీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు, లక్ష్మీ గణపతి స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, నాయకులు విష్ణు, శ్రీనివాస్ యాదవ్ భక్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గామాత వార్షికోత్సవ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో దుర్గామాత వార్షికోత్సవం సందర్భంగా గురువారం రోజు పూజలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్,బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్,నీలం పద్మా వెంకటస్వామి,నరేందర్ రెడ్డి దంపతులు, కౌన్సిలర్ యాట శివ,బేతి రాములు,తునికి దశరథ, పంతం కృష్ణ, ఆడెపు బాలస్వామి, జింకల రామకృష్ణ, జూకంటి చిన్న ఉప్పలయ్య, కుతాటి అంజన్ కుమార్, జింకల భరత్ యాదవ్, సీసా సత్తయ్య గౌడ్,ఎండి ఫయాజ్, టింకు,ఆలయ పూజారి రంగన్న పంతులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 29న వరంగల్లో పార్టీ ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సు

**కమ్యూనిస్టులు ఐక్యతకు ఎంసిపిఐ(యు) నిరంతర కృషి**

**పాత్రికేయుల సమావేశంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 25,మీడియా టుడే.**

పార్టీలో తలెత్తిన కొన్ని విభేదాలతో విడివిడిగా వేరు వేరు కమిటీలు గా వ్యవహరిస్తూ నడుస్తున్న ఎంసిపిఐ(యు) ఐక్యంగా ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నదని ఈ క్రమంలో రాష్ట్రంలో పార్టీ ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ రాష్ట్ర సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలో జరపనున్నట్లు ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. కమ్యూనిస్టుల ఐక్యతకు ఎం సి పి ఐ (యు) నిరంతరం కృషి చేస్తుందని ఆ దిశలో ఇతర కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు. ఎం సి పి ఐ (యు) వరంగల్ జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం సరైన దిశలో పనిచేయాల్సిన కమ్యూనిస్టులు వివిధ కారణాలతో దారులు చీలి పోరాడుతున్నారని ఈ క్రమంలో పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులు పై చేయి సాధించి దోపిడిని విస్తృతం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) కట్టుబడి కృషి చేస్తుందని అందులో భాగంగా అంతర్గత విభేదాలతో పార్టీలోనే దూరంగా ఉంటున్న వారిని ఐక్యం చేసే దిశలో చర్చించి దేశ స్థాయిలో ఐక్యమైనట్లు ఆ క్రమంలోనే రాష్ట్రంలో సైతం ఏకీకరణ అయ్యేవిధంగా రాష్ట్ర నిర్మాణం సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలోని అల్పాహారం కన్వెన్షన్ హాల్ లో ఉదయం 10 గం లకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జిల్లా కమిటీ సభ్యులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి ఆశయ సాధనలో వివిధ కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత చర్చలు సైతం కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర సదస్సులో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి మోర్తాలచందర్ రావు గోనె కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,కన్నం వెంకన్న మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, నర్ర ప్రతాప్ కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, నీల రవి, మాస్ సావిత్రి,మాలోతు రాజేష్ నాయక్,నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ,సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు ముక్కెర రామస్వామి, బాషిపాక రమేష్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, మహమ్మద్ హుస్సేన్, మంద భద్రయ్య, కూసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వీక్లో అవగాహన ర్యాలీ, నాటికలు, పోస్టర్ పెయింటింగ్లతో చైతన్యం సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

# మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వీక్లో అవగాహన ర్యాలీ, నాటికలు, పోస్టర్ పెయింటింగ్లతో చైతన్యం**

**సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 25:**

యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వీక్లో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతినగర్ నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరిస్తూ నాటికలు ప్రదర్శించారు.అలాగే పోస్టర్ పెయింటింగ్ కార్యక్రమంలో పాల్గొని, హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని, డ్రగ్స్కు దూరంగా ఉంటూ విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలపై విద్యార్థులకు , ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకు సంబంధించిన చట్టపరమైన శిక్షలను వివరించారు.చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లు యువతను డ్రగ్స్ వైపు మళ్లించే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం విద్య, భవిష్యత్ కెరీర్, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ ఎఈగల్ ఎఫోర్స్ ఎహెల్ప్లైన్ 8712671111 కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# ప్రజల వద్దకే సుపరిపాలన

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా దర్బార్ - మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు వడ్డీలేని రుణాలతో ప్రభుత్వ అండ.**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట జూన్(మీడియా టుడే)**


ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల పరిధిలోని అక్కినేపల్లి మల్లారం, బ్రాహ్మణపల్లి, రాజుపేట, కత్తిగూడెం, నిమ్మగూడెం, దోమెడ, రామచంద్రునిపేట, వాడేగూడెం, రమణక్కపేట, చుంచుపల్లి, వాగుడుగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల రూపంలో రూ.61 వేల కోట్లకు పైగా సహాయం అందించామని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు మాత్రమే అందిన వడ్డీలేని రుణ పరిమితిని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని, పాడి కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు సంఘాలుగా ఏర్పడి కలిసి పనిచేస్తే కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజలు జిల్లా కేంద్రాలకు తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల వద్దకే పరిపాలనను తీసుకువెళ్లడం ప్రత్యేక ప్రజా దర్బార్ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రజలు అందించే ప్రతి దరఖాస్తును పరిశీలించి, వాటి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత క్రమంలో ఇండ్లను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రజలకు సులభంగా దరఖాస్తులు అందించే విధంగా ప్రత్యేక ఫార్మాట్ రూపొంది ంచామని తెలిపారు. గ్రామాల వారీగా అందుతున్న దరఖాస్తుల ద్వారా స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, పరిష్కార చర్యలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు.ప్రతి దరఖాస్తును నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార స్థితిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే కారణాలను కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మంగపేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆఫీస్ భవనాల నిధుల కింద రూ.150 లక్షల వ్యయంతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ భవన నిర్మాణ పనులకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ భవనాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బూత్ లెవెల్ అధికారులు రాణి ఎడల ఈ నెంబర్లకు సంప్రదించండి

**-క్యూ ఆర్ స్కాన్ చేసి బూత్ లెవల్ అధికారి వివరాలు తెలుసుకోవచ్చు**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 25** ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారం ను అందజేసే ప్రక్రియ తేది:25-06-2026 గురువారం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సబ్ కలెక్టర్ మరియు సంబంధిత తహసిల్దార్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ ఎన్యుమరేషన్ ఫామ్స్ పంపిణీ రానున్న 7 రోజులలో పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ సూచించినారు. ఒకవేళ ఎవరి ఇంటికైనా బూత్ లెవెల్ అధికారులు రానియెడల, తహసిల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గల సహాయ కేంద్ర నెంబర్ లేదా 1950 నెంబర్ కు సంప్రదించవలసిందిగా కోరనైనది. ఈ క్రింది క్యూఆర్ స్కాన్ చేసి మీకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారి వివరాలు తెలుసుకోవచ్చును. సబ్ కలెక్టర్ కార్యాలయం సహాయ కేంద్రం ఫోన్ నెం.9490284004, ఆర్మూర్ తాహసిల్దార్ కార్యాలయం సహాయ కేంద్రం ఫోన్ నెం.9346845721, ఆలూర్ తాహసిల్దార్ కార్యాలయం సహాయ కేంద్రం ఫోన్ నెం.9705797755, డొంకేశ్వర్ తాహసిల్దార్ కార్యాలయం సహాయ కేంద్రం, ఫోన్ నెం.9502918791, నందిపేట్ తాహసిల్దార్ కార్యాలయం సహాయ కేంద్రం, ఫోన్ నెం.9640611391, మాక్లూర్ తహసిల్దార్ కార్యాలయం సహాయ కేంద్రం ఫోన్ నెం. 8247790992 బూతు లెవల్ అధికారులు రానియడల ఈ నెంబర్లకు సంప్రదించగలరని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్కు స్వాగతం పలికిన పిట్టల బాలరాజ్



**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గురువారం హైదరాబాదు నుండి వరంగల్ కు వెళుతున్న క్రమంలో జిల్లా కేంద్రంలోని స్థానిక వివేర హోటల్ వద్ద సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు చేరుకున్న రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జితేందర్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాస్థాయిలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ప్రతిష్టతకు గ్రామ గ్రామాన మరియు పర్యటన చేపట్టి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని సన్నబియ్యం, ఉచిత కరెంట్, రుణమాఫీ, ఉచిత బస్, అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో డీసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో జిల్లాలో పార్టీ పటిష్టత కొరకు శిక్షణ క్యాంపులు మూడు రోజులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి దాస్, బండి సురేందర్, శ్రీనివాస్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఎస్ కే వాజిద్, గుమ్మడేల్లి రమేష్, వెంకటేశం, ఠాగూర్ ప్రకాష్, జలతరాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం

**రాయికల్-మీడియా టుడే-జూన్ 25:**
రాయికల్ పట్టణంలోని 28, 32, 36, 37 పోలింగ్ బూత్ లలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇందులో అర్హులైన పౌరులు తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవడం, సవరించడం, తొలగించడం, ధ్రువీకరించుకోవడం చేయవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పద్మయ్య, కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, బిఎల్ఏలు కట్ల నర్సయ్య, జక్కుల రవి,. బిఎల్వోలు బైరి వనిత, ఎలిగేటి రజిత, సంపతి రాజేశ్వరి, రిజ్వానా బేగం, ఆర్పి లావణ్య ఆర్పి తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో ఎస్ఐఆర్-2026 ఎన్యుమరేషన్ ప్రారంభం

## ప్రక్రియ సజావుగా కొనసాగాలి: సబ్ కలెక్టర్ ఉమాహారతి



**నారాయణఖేడ్, జూన్ 25:**
నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులను నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి ఆదేశించారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా ఖేడ్ డివిజన్ పరిధిలో గురువారం ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభమైంది.ఏడాది క్రితం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమాహారతి, పట్టణంలోని ప్రభుత్వ క్వార్టర్స్‌లో నివాసం ఉంటూ 177వ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా తన పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలు ఆమె నివాసానికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేశారు.అనంతరం సబ్ కలెక్టర్ ఉమాహారతి ఖేడ్ తహసీల్దార్ రాజుపటేల్, మున్సిపల్ కమిషనర్ ప్రశాంతితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేస్తున్న బీఎల్వోల పనితీరును పరిశీలించి వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 25**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల పిలుపునిచ్చారు.కాటారం మండలం గంగారంలో జరిగిన టి.ఎస్.ఎస్ కళాకారిణి జాడిసుమలతవివాహవేడుకలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని,ఎన్నికల సమయంలో తప్పకుండా ఓటు హక్కునువినియోగించుకోవాలని సూచించారు.యువత ప్రత్యేకంగా ముందుకు వచ్చి ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొనాలని,తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 25 :**
ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్మూర్ పోలీస్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్స్ గురించి సమాజంలో ఎక్కువ శాతం యువత వాడుతున్నారని, తల్లిదండ్రులు పిల్లలకు వారి యొక్క ప్రవర్తన గమనించకపోవడం దీనికి ముఖ్యమైన కారణం అందుకు బానిసలు అయిన యువత చదువును ఉద్యోగాన్ని కోల్పోయి నేరాల వైపు వెళ్లే ప్రమాదం ఉందని అందుకు తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు ఏమైనా ఇంట్లో ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డి అడిక్షన్ సెంటర్లో ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో మార్పు రావాలంటే యువత వలన ఉందని తెలిపారు. కళాశాలలో వెళ్లే విద్యార్థులు సెంటర్ వద్ద ఎటువంటి మత్తు పానీయాలు ఉండకూడదని అందుకు యువతకు సరైన అవగాహన కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో డ్రగ్స్ రహిత సమాజ కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి, ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీహరి, శివాజీ, మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ కళాశాలల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. రైతన్నలో ఆందోళనకార్తులు గడుస్తున్నా కరుణించని వరుణుడు



**జగదేవ్ పూర్ : జూన్25, (మీడియా టుడే)**
జగదేవ్‌పూర్ మండల వ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గిందనే చర్చ రైతాంగంలో సాగుతోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై కార్తులు గడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేకపోవడంతో సాగు పనులు నత్తనడకన సాగుతున్నాయి.ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు పంటల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో తేమ లేక మొలకెత్తిన పంటలు ఎండుముఖం పట్టే పరిస్థితి నెలకొంది. మరోవైపు వర్షాల కోసం రైతన్న ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నాడు.రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా వరుణుడు కరుణించి మంచి వర్షాలు కురిపించాలని రైతాంగం కోరుకుంటోంది.

# రాజ్యాంగం సాక్షిగా.. గూడెం గ్రామంలో ఆదర్శ వివాహం చేసుకున్న జంట



**చిన్నంబావి, జూన్ 25: మీడియా టుడే న్యూస్**
తరతరాలుగా వస్తున్నసంప్రదాయాలకు భిన్నంగా, భారత రాజ్యాంగం సాక్షిగా పెళ్లి చేసుకున్న యువజంట వివాహ బంధంతో ఒక్కటైంది. చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన శివశంకర్ -- సౌమ్య దంపతులుగురువారం సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహంచేసుకున్నారు.సాంప్రదాయ పెళ్లిళ్లలో ఉండే తాళి కట్టడం, సింధూరం పెట్టడం, ఏడడుగులు నడవడం వంటి ఆచారాలకు దూరంగా ఉండి, భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి దండలుమార్చుకున్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రదక్షిణలు చేసి తమ దాంపత్య జీవితాన్ని ప్రారంభించారు.సమానత్వ విలువలకు ప్రతీక కుల, మత, మూఢనమ్మకాలకతీతంగా సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ వివాహాన్ని నిర్వహించినట్లు నూతన దంపతులు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ఈ విధానాన్ని ఎంచుకున్నామని పేర్కొన్నారు.అనవసర ఖర్చులకు స్వస్తి పెళ్లి పేరుతో భారీగా ఖర్చు చేయడం కంటే ఆ డబ్బును అవసరమైన వారికి సహాయంగా అందించవచ్చనే ఆలోచనతోనే సాదాసీదాగా వివాహం చేసుకున్నామని వరుడు శివశంకర్ తెలిపారు. ఆచారాల కంటే రాజ్యాంగ విలువలపైనే తమకు విశ్వాసంఉందన్నారుప్రశంసల వెల్లువఈ ఆదర్శ వివాహాన్ని చూసిన బంధువులు, గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు నూతన దంపతులను అభినందించారు. యువత రాజ్యాంగ విలువలను జీవితంలో ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు."పూలే -- అంబేద్కర్ ఆశయాలతో, రాజ్యాంగ విలువలతో ప్రారంభమైన ఆదర్శ దాంపత్యం"

# వలిగొండ మండల పరిధిలోని గ్రామాలలో " సర్ (SIR) "

## ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం ప్రారంభించిన తహసిల్దార్ : జి దశరథ



**మీడియా టుడే వలిగొండ జూన్ : 25**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం రోజు సర్ ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం నాగారం గ్రామంలో ప్రారంభించిన మండల తహసిల్దార్ జి దశరథ. నాగారం గ్రామంలోని పోలింగ్ స్టేషన్ సెంటర్ 233 పరిధిలో భారత ఎలక్షన్ కమిషన్ నిర్వహించి ప్రత్యేక ఓటర్స్ వలన కార్యక్రమంలో భాగంగా ( స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ) వలిగొండ తాహసిల్దార్ ఓటర్ జాబితాలో ఉన్న తప్పులను సరి చేయడం మరణించిన లేదా అర్హత లేని ఓటర్ల పేర్లను తొలగించడం కొత్త అర్హులైన ఓటర్లను చేర్చడం చిరునామా మార్చడం పేరు సవరణలు వంటి వివరాలను నవీకరించడం జరుగుతుందని ఓటర్ జాబితాను మరింత ఖచ్చితంగా తాజాగా ఉంచడం వంటి పనులలో భాగంగా తాహసిల్దార్ ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ వార్షిక సవరణ అన్యువల్ రివిజన్ కంటే "సర్" మరింత విస్తృతంగా ప్రత్యేకంగా నిర్వహించబడుతుందని ఈ సమయంలో ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని అవసరమైతే సంబంధిత పత్రాలు అధికారులకు సమర్పించాలని మండల తాహసిల్దార్ వివిధ గ్రామాల ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అన్నెపర్తి బిక్షపతి ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పై పోరాటానికి సిద్ధం

**కల్వకుంట్ల కవిత -ఘనంగా అంబర్ పేట లో టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ**

**యువత రాజకీయాల్లోకి రావాలి**


**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**పేద బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నాం**



**హైదరాబాద్ జూన్ 25(మీడియా టుడే):**
అంబర్ పేట నియోజకవర్గంలో మహంకాళి దేవాలయం ఎదురుగా టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేతుల మీదుగా జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రవీణ్ ముదిరాజ్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తులో నిర్వహించారు. అంబర్ పేట నియోజకవర్గం నాయకులు అభిలాష్ గౌడ్ మరియు హైమద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రానున్న రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నామని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజా సమస్యలపై పోరాటానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని, యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ముఖ్యంగా ఉచిత విద్య ఉచిత వైద్యం సామాజిక తెలంగాణ రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ బహదూర్ పుర ఇంచార్జ్ సోను భాయ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నందాల అనిల్ కుమార్, రాజు, నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి



**భూపాలపల్లి/ మీడియా టుడే జూన్ 25**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ మండలంలోని గొర్లవేడు తండా గ్రామంలో బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షులు సంగావత్ తిరుపతి -- మధు చందన దంపతుల వివాహ రిసెప్షన్ చిన్నకోడపాక గ్రామానికి చెందిన మాటీ టీ సునీత రమేష్ దంపతులకు కుమారుడు నవీన్ వివాహం రేగొండ ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఫంక్షన్ కు హాజరై అదేవిధంగా మొగులపల్లి మండలంలో అమ్మ గార్డెన్లో పోతుగల్లు గ్రామా న్ని చెందిన బిజెపి సర్పంచి ఎలిగేటి తిరుపతి రమ్య వివాహ మహోత్సవానికి వచ్చి వారిని ఆశీర్వదించినారు కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, మండల అధ్యక్షులు పులిగుజ్జుల రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, నాయకులు విప్లవ్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్లో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం




**ఉప్పల్ జూన్ 25 (మీడియా టుడే):**
హబ్సిగూడ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 249 గ్యాన్ భారతి హై స్కూల్ పరిధిలో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లకు ఫామ్ 6 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇంచార్జ్ ఉప కమిషనర్ శైలజ, రామ్ రెడ్డి, బూతు బిఎల్ఓ శివ, భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లాల రవీందర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి బిఎల్ఓ2 చింతకింది ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కొత్త ఓటర్ నమోదు వివరాల సవరణ మరియు ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్ వాడకం పై మున్సిపల్ అధికారుల తనిఖీలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 25 :**
ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఆదేశానుసారం గురువారం పట్టణంలోని గాంధీ రోడ్ లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో పట్టుబడిన ప్లాస్టిక్ ని సీజ్ చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను ప్రజలు నిషేధించాలని ప్లాస్టిక్ రహిత ఆర్మూర్ కు ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు కు బదులు బయో డిగ్రేడబుల్ కవర్స్ వాడాలని ప్లాస్టిక్ కవర్స్ వాడితే భారీ జరిమానాలు విధిస్తామని చెప్పడం జరిగింది. ఈ తనిఖీలలో సానిటరీ సూపర్వైజర్ నరేందర్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, మున్సిపల్ సిబ్బంది. ప్రశాంత్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ జిల్లా నాయకులు రామ్ రామచందర్,



**భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే జూన్ 25**
టేకుమట్ల గ్రామానికి చెందిన తిప్పనవేని రాజయ్య తండ్రి తిప్పనవేన చిన్న ఓదెలు స్వర్గస్తులైనరు కావున వారి భౌతికయాన్ని కి నివాళు లర్పించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఉప సర్పంచ్ నిమ్మల స్వామి ఎలవేన నర్సయ్య, కారోబార్ మేకల అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# RDS పై కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు ఆపాలి - జూవీ డిమాండ్




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 25)**
రాజోలి బండ డైవర్షన్ స్కీం (=ఋా) పై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టును వెంటనే ఆపాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జూవీ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలోని స్థానిక జూవీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ..ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు రావలసిన 15.9 టిఎంసిల నికర జలాలు ఏనాడు రాలేదని,అలంపూర్ నియోజకవర్గంలోని గ్రామాలకు 87,500 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా 25 వేల ఎకరాలకు మించి నీరు అందడం లేదని అలాంటి పరిస్థితులలో మళ్లీ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నీటిని మళ్లించేందుకు ప్రాజెక్టులు కట్టడం వల్ల పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం సరైంది కాదని వెంటనే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒప్పందం ప్రకారం అందాల్సిన నీటి వాటా అందకపోవడం, ఆర్డీఎస్ కాల్వ ఆధునీకరణ పనులు జరగకపోవడం వల్ల వేల ఎకరాల భూములు బీడుగా మారాయని అలంపూర్ నియోజకవర్గంలోని రైతులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని అక్రమ ప్రాజెక్టులను ఆపాలని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గానికి అందాల్సిన నీటి వాటా మొత్తం అందే విధంగా కృషి చేయాలని ఆర్డీఎస్ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తో పాటు జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ, జి, రాజు,ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రారంభం

మంథని, జూన్ 25 (మీడియా టుడే):



మంథని మున్సిపల్ పరిధిలోని 2వ, 13వ వార్డులలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–సర్) ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో సురేష్, స్థానిక తహసిల్దార్ ఆరిఫొద్దీన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్ ఆధ్వర్యంలో బీఎల్వోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని బిఎల్ వో లకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రతి అర్హుడికి ఆ హక్కు ఉండేలా రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఓటర్ నమోదు, మార్పులు , చేర్పులు ,సవరణ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## నాచారం కట్ట మైసమ్మ దేవస్థానంలో ఘనంగా బోనాల ఉత్సవం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు**

**మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ పాల్గొననున్నారు**

**-భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న అమ్మవారి బోనాల కార్యక్రమం**

ఉప్పల్, జూన్ 25 (మీడియా టుడే ప్రతినిధి):



నాచారం ఎర్రకుంటలోని శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవస్థానంలో నిర్వహించనున్న బోనాల మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరుకానున్నారు.ఈ సందర్భంగామాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ బోనాల వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమ ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ నాచారం కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్, ఉద్యమ నాయకుడు ఐలేని మహేష్ పర్యవేక్షిస్తున్నారు.

# ఇంటింటి సర్వే ప్రారంభం

**ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు అందరూ సహకరించాలి**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నిజామాబాదు జూన్25 (మీడియా టుడే ప్రతినిధి):



పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు అందరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూలును అనుసరిస్తూ ఎస్.ఆర్.ఐ ప్రక్రియ అమలులో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (బీ.ఎల్.ఓ) గురువారం నుండి ఇంటింటి సందర్శనకు శ్రీకారం చుట్టారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే కొనసాగనుంది. ఇందులో భాగంగా బీ.ఎల్.ఓ రుక్మిణి, సూపర్వైజర్ హరీష్ రెడ్డిలు గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసు (నివాసం)లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని కలిసి ఎన్యుమరేషన్ ఫారంలు అందించారు. వీటిని పూరించి, ఒక ఫారంను తిరిగి ఇవ్వాల్సిందిగా కోరారు. కలెక్టర్ నివాసాన్ని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారం అందించినట్టుగా ఆన్ లైన్ ద్వారా బీ.ఎల్.ఓ మొబైల్ యాప్ లో అప్ డేట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం కరెక్ట్ గా నింపే విధంగా చూడాలని బీ.ఎల్.ఓలకు సూచించారు. ఈ ప్రక్రియలో తహసిల్దార్ వినయ్ సాగర్ పాల్గొన్నారు.ఎ?

## శ్రీ షణ్ముఖ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

పాలకుర్తి , జనగామ, జూన్ 25, (మీడియా టుడే):-




పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ షణ్ముఖ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బుర్ర అనిల్ కుమార్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు, పాలకుర్తి పట్టణం, మండల పరిధిలోని గ్రామాలలో గ్యాస్ సిలిండర్ల సరఫరా కొరకు వాహనం లీజు మరియు కమీషన్ పై పనిచేయుటకు అనుభవం కలిగిన వారు ఫోన్ నెంబర్ 9100241351 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్బన్ ఎమ్మెల్యేకు ఎన్నిమొరేషన్ పత్రాలు అందజేత

నిజామాబాదు జూన్25 (మీడియా టుడే ప్రతినిధి):



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు ఎన్యుమరేషన్ పత్రాలను సంబంధిత బిఎల్ఓ సునీత అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. సంబంధిత బిఎల్వోలు ప్రతి ఇంటికి చేరుకొని పత్రాలను అందజేస్తారని, వాటిని పూరించి తిరిగి అధికారులకు అందజేయాలని చెప్పారు. 20 ఏళ్ల క్రితం జరిగిందని, మళ్లీ జరుగుతున్న ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ప్రతి ఇంటికి బిఎల్వోలు వచ్చే విధంగా కార్పొరేటర్లు చూడాలన్నారు. అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎన్యుమరేషన్ పత్రాలు అందరికీ అందేలా చూడాలన్నారు.

# బాలికల ఉన్నత విద్యాప్రదేశాలను ప్రోత్సహించే లక్ష్యంతో లిప్రత్యేక ఫోన్ ఇన్ కార్యక్రమం”

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 25 : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనల మేరకు, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి పదవ తరగతి పూర్తి చేసిన బాలికల ఉన్నత విద్యా ప్రవేశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక “ఫోన్–ఇన్ కార్యక్రమం” నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినుల తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి, బాలికలు జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, కోర్సులు, సౌకర్యాల గురించి వివరించి తల్లిదండ్రులు విద్యార్థినులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ప్రేరేపించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, చిట్యాల మండలానికి చెందిన గీతాంజలి అనే విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి, విద్యార్థిని ఆసక్తి, అభిరుచులను తెలుసుకున్నారు. ఆమె కోరుకున్న మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సులో ప్రవేశం కల్పించేందుకు మహదేవ్‌పూర్ కేజీబీవీలో అడ్మిషన్ ఇవ్వాలని సంబంధిత ప్రత్యేక అధికారిని ఆదేశించారు. అలాగే గత విద్యా సంవత్సరంలో కేజీబీవీ భూపాలపల్లిలో పదవ తరగతి పూర్తి చేసిన రమ్య అనే విద్యార్థిని ఆసక్తిని పరిగణనలోకి తీసుకొని, ఆమె కోరుకున్న సీఈసీ గ్రూపులో మొగుళ్లపల్లి కేజీబీవీలో ప్రవేశం కల్పించారు. ఫోన్–ఇన్ కార్యక్రమం ద్వారా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి ఇప్పటివరకు ఏ కోర్సులోనూ చేరని బాలికల తల్లిదండ్రులతో సంప్రదించి, విద్యార్థినులు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యను కొనసాగించేలా ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు మరియు విద్యార్థినులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించి కళాశాలల్లో చేరేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ,భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్ కేజీబీవీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సును నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థినులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేజీబీవీ టేకుమట్ల, కాటారం మరియు గణపురం పాఠశాలల్లో ఎంపీసీ (వీూజ) మరియు బైపీసీ (దీఊజ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేజీబీవీ చిట్యాల, భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, మల్హర్‌రావు, మహాముత్తారం మరియు పలిమెల మండలాల్లోని కేజీబీవీ పాఠశాలల్లో సీఈసీ (జజూజ) మరియు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (వీూఎఔ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేజీబీవీలో ఒక్కో కోర్సుకు తరగతికి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులు తమ ఆసక్తి, అభిరుచి మరియు భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకొని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం మరియు ఇతర సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారిరాజేందర్ మరియు సంబంధిత సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నమోదు శాతాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు పనిచేయాలి: నవీన్ మిట్టల్

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికతో ప్రజల సమస్యలకు పరిష్కారం: ప్రత్యేక అధికారి**

వికారాబాద్ మీడియా టుడే జూన్ 25 :-

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక వికారాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఎనర్జీ) నవీన్ మిట్టల్ సూచించారు.గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయో తెలుసుకోవడంతో పాటు, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు.విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాల్లో ప్రజల నుంచి వచ్చే సమస్యలను స్వీకరించి వాటికి పరిష్కారం చూపడం, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం అధికారుల ప్రధాన బాధ్యత అని అన్నారు. పథకాల అమలులో శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.జిల్లాలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమశిక్షణ, ప్రణాళికతో పనిచేసి ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించాలని కోరారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లాలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన




కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల పనితీరును వివరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ఫోటో ప్రదర్శనను ప్రత్యేక అధికారి పరిశీలించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుట్టూర్, జెడ్పీ సీఈవో సుధీర్, డీఆర్డీఏ శ్రీనివాస్, సీపీఓ వెంకటేశ్వర్లు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హలో ఉద్యమకారుడా చలో కొడంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న**




మీడియా టుడే వలిగొండ జూన్ : 25

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కేకే కమిటీని వేసినందున ఉద్యమకారులను గుర్తించి నివేదికను ముఖ్యమంత్రి కి త్వరగా సమర్పించాలని కోరుతూ కమిటీ వేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా ఉదయం 11.00 గంటలకు చేవెళ్ల నుండి కొడంగల్ వరకు వందకార్లతో భారీ ర్యాలీ తీస్తామని గత తొమ్మిది సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎన్నో నిరసనలు శాంతియుత ర్యాలీలు చైతన్య యాత్రను పాదయాత్రలు 33 జిల్లాలు తిరుగుతూ ఉద్యమకారులను చైతన్య పరుస్తూ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను మంత్రులను కలిసి వినతి పత్రాలను సమర్పించి గత పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో హామీతో మేనిఫెస్టోలో పెట్టించి ఆరు గ్యారెంటీలలో ఆరవ గ్యారెంటీగా చేర్చే విధంగా చేసి ఉద్యమకారులపై కేకే కమిటీని వేయించిన ఘనత ఉద్యమకారుల ఫోరం ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు అని ఆయన కృషి వల్లనే ఉద్యమకారులకు న్యాయం జరగబోతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల అంశం మరుగున పడిందని ఉద్యమకారులకు న్యాయం చేయాలని పట్టుదలతో ఉద్యమకారుల ఫోరం కృషి ఎంతో ఉందని ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ రాష్ట్రంలోని నలుమూలల నుండి 33 జిల్లాల ఉద్యమకారులంతా కలిసికట్టుగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులను గుర్తించి వారి హామీలను త్వరలో నెరవేర్చాలని ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కేకే కమిటీని వేసినందుకు చలో కొడంగల్ యాత్రను చేయనున్నట్లు ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# చిన్నారుల సంరక్షణకు ప్రాధాన్యత నివ్వాలి

**సఖి కేంద్రం సేవలపై ప్రజలకు అవగాహన అవసరం.**

**మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా.**

గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జీ నాగరాజు ( జూన్ 25)

బాలసదనంలోని చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వారి సంరక్షణకు ప్రాధాన్యత నివ్వాలని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా అన్నారు. గద్వాలలో పర్యటించిన డైరెక్టర్ స్థానిక బాలసదనంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, సమీపంలోని పాఠశాలల్లో విద్యాబోధనకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా బాలసదనంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. వివిధ రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పలువురు చిన్నారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు బాగా చదువుకోవాలని సూచించారు. బాల సదనాన్ని వారంలో ఒకసారి పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అధికారులు గద్వాలలోనీ సఖి కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శృతి ఓజా మాట్లాడుతూ సఖి కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కలిగేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. బాధిత మహిళలు, చిన్నారులకు కౌన్సిలింగ్ నిర్వహించి తగు సూచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఐటీ, స్టోర్, సర్వైవర్, తదితర విభాగాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది వివరాలను అడిగారు. సమీపంలో నూతనంగా నిర్మించిన బాలసదనం భవనాన్ని పరిశీలించి మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి



ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో డిడబ్ల్యుఓ సునంద, డిసిపిఓ నరసింహ, సిడిపిఓలు రాజేశ్వరి, హేమలత, ఆకాశ దీప్తి, బాలసదనం పర్యవేక్షకులు వెంకటేశ్వరి, సఖి కేంద్రం సిఏ అరుణ, తదితరులున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ యుగంధర్ గౌడ్

మీడియా టుడే వలిగొండ జూన్ : 25

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ డే కార్యక్రమాన్ని వివిధ పాఠశాల విద్యార్థి విద్యార్థులలో పట్టణ కేంద్రంలో ర్యాలీగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులతో అవగాహన కార్యక్రమం చేపట్టి మత్తు పదార్థాల దుష్ప్రపరిమా ణాలను వివరించారు.

యువత మాదకద్రవ్యాలకు దూరముగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది వివిద పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ సహకారంతో 100కెవి ట్రాన్స్ఫార్మర్



**మీడియా టుడే, జూన్25/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బురుజుబావి గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించడం జరిగింది. బురుజుబావి గ్రామ రైతులందరూ సంతోషంతో బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే గుండాల మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త సహయ సహకారం అందించడం వలన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ట్రాన్స్ఫార్మర్ ఇప్పించడం జరిగిందనీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లాల మహేందర్ మాట్లాడుతూ తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 25**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీ, 4వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలనిఆదేశించారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు చెత్త సేకరణ వాహనాల ద్వారా చాటింపు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య జీపీఓ కిరణ్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం



**ముధోల్ జూన్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ముధోల్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వైద్య అధికారులు పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని ప్రజలందరూ సహకరించాలని వైద్య అధికారులు కోరారు. అర్హులైన చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సమీప పోలియో కేంద్రాలకు వెళ్లి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, అశోక్ కార్యకర్తలు, ఐ సి డి ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంజుల.



**మహబూబ్‌నగర్. జూన్25(మీడియా టుడే):**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రం కు చెందిన గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకట్ రాములు ఆహ్వానం మేరకు. నేడు వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను కొత్త జీవితంలో అడుగుపెడుతున్న వెంకట్ రాములు, లావణ్య లను వారు జీవితంలో అన్యోన్యంగా ఉంటూ, జీవితాంతం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యం, సిరిసంపదలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది. వివిధ పార్టీల నాయకులు యువకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన్నట్లు కార్యదర్శి వెంకట్ రాములు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి

**- అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలి-**

**- టి డబ్ల్యూ జె ఎఫ్ డిమాండ్**




**మీడియా టుడే జూన్ 25**
కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ సౌకర్యం కల్పించడంతోపాటు జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ధూమర్ల భాస్కర్ అన్నారు. ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దూ మర్ల భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన జర్నలిస్టులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత జర్నలిస్టుల జీవితాలు మారుతాయని ఎంతో ఆశపడ్డారని అధికారంలోకి వచ్చిన పాలకులు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డుల పంపిణీ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సభ్యత నమోదు కార్యక్రమం : జిల్లాలో ని వివిధ దినపత్రికలకు చెందిన జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో సభ్యత్వం పొందారు సభ్యత్వం పొందిన వారికి బండి విజయ్ కుమార్, దూమర్ల భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చారకొండ బాలకృష్ణ చేతులమీదుగా సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికాంత్ పులిజాల, కోశాధికారి బోడ పాండయ్య సీనియర్ జర్నలిస్టులు లక్ష్మణ్ కుమార్ వెంకటేష్, గౌస్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం కార్యకర్తలకు హిత బోధ చేస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకుడు భాగం హేమంతరావు




**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 25**
భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలబడాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు భాగం హేమంతరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈరోజు నుండి ప్రారంభమైన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విప్లవ పార్టీ ఆవశ్యకత ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు ప్రస్తుత సమాజంలో కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని సైద్ధాంతికంగా సమాజంలో నిలబడి పోరాడుతున్న పార్టీ ఎర్రజెండా పార్టీ అని ఆయన అన్నారు కారల్ మార్క్స్ ఎంగిల్స్ సూచించిన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు కమ్యూనిస్టు పార్టీ ఐక్యత నిర్మాణం కార్యకర్తల చైతన్యం పెంచడం కోసం నిరంతరం రాజకీయ శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ఆయన తెలిపారు రెండవ పూట క్లాసు సమకాలిన సమాజంలో మార్క్సిజం ప్రభావం అనే క్లాసును సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు బోధించారు మార్క్స్ రచించిన మార్క్సిజం మూల సూత్రాలను కార్యకర్తలకు ఆయన బోధించారు కమ్యూనిస్టులు జ్ఞానంతో చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాలని ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని ఆయన తెలిపారు సమాజ గమనాన్ని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా భారత దేశంలో విప్లవ ఉద్యమాన్ని నిర్మించలేమని ఆయన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు కులం మతం లౌకిక పరిరక్షణ సిపిఐ కర్తవ్యం అనే క్లాసును మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమా మహేష్ బోధించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు . ఈ రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ఉన్నారు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ యాదిరెడ్డి ఓరుగంటి యాదయ్య బుద్ధుల జంగయ్య శంషాబాద్ మండల కార్యదర్శి నర్సింగ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల రహిత తెలంగాణకు సమష్టి కృషి

**జగిత్యాల జిల్లా. జగిత్యాల మీడియా టుడే రిపోర్టర్. సట్ట రాజశేఖర్**

**డ్రగ్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం... గవర్నర్‌తో మంత్రి అడ్లూరి కీలక భేటీ"**

**నషా ముక్త్ భారత్ అభియాన్, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగుల సాధికారతపై**

**గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక చర్చలు**



**హైదరాబాద్, జూన్ 24:**
మాదకద్రవ్యాల నిర్మూలన, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల గారితో షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు బుధవారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సమావేశంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం, రాష్ట్రంలో చేపడుతున్న మాదకద్రవ్యాల నిరోధక చర్యలు, యువతలో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలపై మంత్రి గారు గవర్నర్‌కు వివరించారు. ఈ నెల 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, యువజన చైతన్య కార్యక్రమాల వివరాలను మంత్రి గారు గవర్నర్‌కు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా గవర్నర్ గారిని మంత్రి ఆహ్వానించారు. అయితే జూన్ 26న ముందస్తు కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేనందున, జూలై 2న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు గవర్నర్ గారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు రాష్ట్రంలో అమలవుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్ పురోగతిని సమీక్షించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా వృద్ధుల సంక్షేమం, ఒంటరిగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్ల సమస్యలు, "ప్రణామ్" డే కేర్ కేంద్రాల సేవలు, వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై కూడా చర్చ జరిగింది. దివ్యాంగుల సాధికారతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "బాల భరోసా", సహాయక పరికరాల పంపిణీ, స్వయం ఉపాధి పథకాలు, దివ్యాంగుల వసతి గృహాలు, ప్రత్యేక పాఠశాలల నిర్వహణ, విద్యా అవకాశాల విస్తరణ తదితర అంశాలపై మంత్రి గారు గవర్నర్‌కు వివరించారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పన, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. సమాజంలోని అత్యంత బలహీన వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్ గారు అభినందిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం, వృద్ధుల గౌరవప్రద జీవనం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, ఐఏఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంచాలకురాలు శ్రీమతి బి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్

**జగిత్యాల్ జిల్లా జగిత్యాల మీడియా టుడే రిపోర్టర్ సట్ట రాజశేఖర్**



- బిజెపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విస్మరించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలన్ని రేవంత్ రెడ్డి సర్కార్ అటకెక్కించిందని పేర్కొన్నారు. గాంధీ భవన్ సాక్షిగా జీవో నం.46 ను సవరించి, ఉద్యోగ అవకాశాల్లో వయోపరిమితి పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందని వాపోయారు. గత రెండేళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పడిగాపులు కాస్తూ ఇంటికి దూరంగా పట్టణాల్లో అద్దె ఇళ్లలో ఉంటూ పుస్తకాలతో కుస్తీ పడుతున్న యువత ఆశలపై నీళ్లు చల్లి ప్రభుత్వం అన్యాయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో సుమారుగా 30 లక్షలకు పైగా ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేసే వరకు నిరుద్యోగ యువతకు మద్దతుగా బిజెపి పక్షాన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**కంద్లపల్లిలో ఘనంగా రాధాకృష్ణ--మమతల వివాహ వేడుక**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 25:-**
కంద్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడి కుమారుడు రాధాకృష్ణ మరియు మమతల వివాహ వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కంద్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమనకుర్తి శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు రవీందర్, మల్లయ్య, పరమేష్, నరేష్, వెంకటేష్ బాలయ్య మరియు ఇతర నాయకులు వివాహ వేడుకలో పాల్గొన్నారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు అతిథులందరిని నాయకులు, వివాహ వేడుకను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌గొల్లపల్లి జూనియర్ కాలేజ్ లో యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

జగిత్యాల జిల్లా జగిత్యాల గొల్లపల్లి మండలం 25/6 రిపోర్టర్ సట్ట రాజశేఖర్
ఈరోజు గొల్లపల్లి మండల కేంద్రంలో గల జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక పరంగా తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితా 2026 (SIR) అవగాహన సమావేశం

**జగిత్యాల జిల్లా. జగిత్యాల మీడియా టుడే 25/6 రిపోర్టర్ సట్టా రాజశేఖర్**



జగిత్యాల నియోజకవర్గం ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితా--2026 (ూ×=) కార్యక్రమంలో భాగంగా, జగిత్యాల్ పట్టణంలోని ఎఖదీ ఫంక్షన్ హాల్ నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం (ూ×=) కార్యాశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఐతీ. బోగ శ్రావణి ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూూ 2) కీలక పాత్ర పోషించాలి. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల పదాధికారులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, శక్తికేంద్ర మరియు బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలి సర్పంచి పాలకి సురేష్

**కోదాడ, జూన్ 25 (మీడియా టుడే)-:**

ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ (సర్) ప్రక్రియను బిఎల్వోలు నిబద్ధతతో నిర్వహించాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గురువారం ప్రారంభమైన సర్ ప్రక్రియను ఆయన ప్రారంభించి మాట్లాడారు 2002లో ఒటర్ నమోదును నిర్వహించడం జరిగిందని తిరిగి 2026 జూన్ లో ఈ ప్రక్రియ చేపట్టి ఓటర్ లిస్టులో తప్పొప్పులను సరి చేయడం కోసం బీఎల్ఓల ద్వారా ఇంటింటికీ ఓటర్ నమోదు పత్రాలను అందించడం జరుగుతుందని ప్రతి కుటుంబంలోని ఓటర్లు బిఎల్వోలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ని సన్మానించిన ఓగులాపూర్ సర్పంచ్

### -గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25 :**



కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా నియామకం అయినా ఇందుర్తి గ్రామానికి చెందిన అందే సురేష్ ను ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని,పార్టీ నియమించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడితో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన పేదలకు అందించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంగ్రా అనిల్,యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కవ్వంపెల్లి రమణ,బద్దం అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి కుమారుని పెళ్లికి ఎమ్మెల్యే హాజరు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25**



హైదరాబాద్ లోని జన్వాడ కె కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కుమారుని వివాహానికి టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు అందజేశారు. పచ్చునూరు లో...మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సీత నాగరాజు కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని శుభాశీస్సులు అందజేశారు.చల్లూరులో... వీణవంక మండలం చల్లూరులో జరిగిన తమ స్వగ్రామం పచ్చునూరుకు చెందిన కనకం అశోక్ కుమార్తె వివాహానికి మానకొండూర్ ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మానకొండూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరిగిన వివాహాది శుభకార్యాలకు డాక్టర్ దంపతులు హాజరయ్యారు.

## గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

### -అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25 :**




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లావ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాలు, ప్రహరీ, కిచెన్ షెడ్లు వేగవంతం చేసి వెంటనే ఈనెల 30 లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈజీఎస్ పెండింగ్ పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ఈజీఎస్ కింద మంజూరైన పనులు సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ గడువు తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలన్నారు. మంజూరైన పనులు ఆపకుండా తక్షణం గ్రౌండింగ్ చేసి ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న పనుల వివరాలు ఏఈలని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోమస్టర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ గీత, పంచాయతీరాజ్ ఈఈ జనార్ధన్, అదనపు డీఆర్డీఓలు, జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ల పంచాయతీరాజ్ డీఈలు, 15 మండలాల ఏఈలు పాల్గొన్నారు.

## కోరమీను చేపల పెంపకంపై వడ్డేపల్లి ఉదయ్ ఆక్వా

# కనెక్ట్ యూనిట్ ను సందర్శించిన సుందరగిరి మహిళలు



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్25**

నాబార్డ్ వారి సౌజన్యంతో,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ఎల్ఈడీపీ శిక్షణ పొందుతున్న మహిళా సభ్యులకు కామారెడ్డి జిల్లా వడ్డేపల్లి గ్రామంలోని ఉదయ్ ఆక్వా కనెక్ట్ యూనిట్‌కు క్షేత్ర పర్యటన నిర్వహించబడిందని జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ పెసరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ రాథోడ్ సుధాకర్ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ ద్వారా కోరమీను చేపల పెంపకం విధానాన్ని వివరించారు. ఒక యూనిట్ స్థాపనకు సుమారు రూ. 4.41లక్షల వ్యయం అవుతుందని,అందులో ప్రభుత్వం రూ. 1.35లక్షల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతుందని చెప్పారు. ఈ వ్యవస్థలో 15,000లీటర్ల సామర్థ్యం గల వృత్తాకార ట్యాంకును ఏర్పాటు చేసి,నిరంతర ఆక్సిజన్ సరఫరా కోసం రింగ్ బ్లోవర్ సిస్టమ్‌ను వినియోగిస్తారని వివరించారు. చేపల ఆరోగ్య సంరక్షణ కోసం బయో-సెక్యూరిటీ ప్రమాణాలతో కూడిన షెడ్డు మరియు ట్యాంకులను నిర్మిస్తారని తెలిపారు. చేప పిల్లల పెరుగుదల దశలో నీటి నాణ్యత, ఫీడింగ్ సైకిల్,ఆరోగ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ట్యాంకులో చేపలను నాలుగు నెలలపాటు పెంచి,400నుండి 500గ్రాముల బరువుకు చేరుకున్న తర్వాత చెరువులోకి వదులుతారని,మొదటి పంట కాలం సుమారు ఎనిమిది నెలలుగా ఉంటుందని వివరించారు. ట్యాంకు,చెరువు ఆధారిత చేపల పెంపకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే చేపల పెంపకంలో ఉపయోగించిన నీటినే వ్యవసాయానికి వినియోగించడం ద్వారా భూగర్భ జలాల వినియోగం తగ్గడమే కాకుండా,యూరియా, ఇతర రసాయన ఎరువుల అవసరం కూడా తగ్గి భూసారం పరిరక్షించబడుతుందని వివరించారు. నాబార్డ్ సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న కోరమీను చేపల పెంపకం శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ క్షేత్ర పర్యటన రైతులు,మహిళా సభ్యులకు ఆధునిక చేపల పెంపక పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ పెసరి రాజు,మండల అధ్యక్షురాలు గందే రజిత,కమ్యూనిటీ అసోసియేట్లు వసంత,లత 30మంది స్వశక్తి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25 :**



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో ఓ వ్యక్తి కుటుంబ కలహాలతో తీవ్రంగా కలత చెంది స్మశాన వాటికలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పలువురిని కలచివేసింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ పట్టణం పోచమ్మవాడకు చెందిన పంజాల బిక్షపతిగౌడ్(48) అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో రంగనాయకుల గుట్ట సమీపంలోని హిందూ స్మశాన వాటికలోనీ రేకుల షెడ్డు పైకప్పుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత రెండు రోజులుగా గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తుండగా ఆ కార్యక్రమంలో బిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం జరిగింది. అయితే కుటుంబ కలహాలతో కలత చెందిన బిక్షపతి సాయంకాలం వరకు స్మశాన వాటిక సమీపంలో కల్లు విక్రయించి రాత్రి ఎవరూ చూడని సమయంలో స్మశాన వాటికలోని షెడ్డులో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రతి వ్యక్తి చనిపోయిన తర్వాత స్మశానానికి వెళ్లాల్సి ఉండగా తను మాత్రం ముందుగానే స్మశాన వాటికకు వెళ్లి అక్కడే ఆత్మహత్యకు పాల్పడడం పలువురిని కలచివేసింది. మృతుడికి భార్య శారద, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### -పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25 :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు కరీంనగర్ జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం నాల్గవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.?కలెక్టరేట్ ప్రారంభమైన ఈ 2 కిలోమీటర్ల ర్యాలీ గీతాభవన్ చౌరస్తా మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, నర్సింగ్, మెడికల్ కాలేజీల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గీతాభవన్ చౌరస్తాలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన వీధి నాటకం నాటిక, అవగాహన గీతాలు ప్రజలను, తోటి విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి.?అంధకారంలోకి భవిష్యత్తు స్కిట్ ద్వారా కళ్ళకు కట్టినట్లు ప్రదర్శన..ర్యాలీ అనంతరం కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన విద్యార్థులతో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌ను విద్యార్థులకు ప్రదర్శించారు. అనంతరం చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత జీవితాలు ఎలా అంధకారంలోకి వెళ్తాయి, కుటుంబాలు ఎలా నాశనమవుతాయనే విషయాన్ని కళ్ళకు కట్టింది. నర్సింగ్ విద్యార్థినులు తమ నృత్య ప్రదర్శన ద్వారా డ్రగ్స్ రహిత సమాజంపై చక్కని సందేశాన్ని ఇచ్చారు.?ఈ సదస్సులో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సరస్వతి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్, ఏసీపీలు వేణుగోపాల్, విజయకుమార్, యాదగిరిస్వామి,ఆంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఇతర పోలీస్, ఎక్సైజ్ అధికారులు మరియు వివిధ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ మున్సిపల్ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

### -కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 25 :**



కరీంనగర్ నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ నూతన ప్రహరీ, గోడ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మరియు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్థానిక కార్పొరేటర్ టింకు, కార్పొరేటర్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.?ఈ సందర్భంగా నగర మేయర్ మరియు సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.నగరంలో శాంతిభద్రతలతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు మౌలిక వసతుల కల్పనలో భాగంగా మున్సిపల్ నిధులతో ఈ ప్రహరీ గోడను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్మాణం దోహద పడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ పోలీస్ శాఖకు, మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య ఇదే రకమైన సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు.?ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ల పంపిణీ:శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, నిరంతరం రోడ్లపై ఉంటూ ఎండ, ధూళిని లెక్కచేయక విధి నిర్వహణలో నిమగ్నమయ్యే ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది కంటి ఆరోగ్య రక్షణకై సీపీ గౌష్ ఆలం చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్లను కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణకు కట్టుబడి పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా సీపీ ప్రత్యేకంగా అభినందించారు.?ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.. కు బెల్ మంజూరు.

**మందమరి రూరల్, జూన్ 26,మీడియా టుడే..**

చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వం బాల్క సుమన్ కు గురువారం బెల్ మంజూరు అయింది. తను సాధించడానికి మందమర్రి మండలానికి చెందిన మాజి జెడ్పిటిసి వేల్పుల రవీందర్, కో ఆప్షన్ ఎండి



నసరుద్దీన్, చర్లపల్లి జైలు నుండి బాల్క సుమన్ కు స్వాగతం పలికారు. ప్రభుత్వ అసమర్థ్యాల పైన మాట్లాడినందుకు సుమన్ ను జైల్లో పెట్టడం అన్యాయమని, దీనికి తగిన ఫలితం ప్రభుత్వం అనుభవించక తప్పదని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.